మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

విలేకరులు కావలెను
శ్రీచక్ర
ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలు, తాలుకా, మండలాల్లో శ్రీచక్ర తెలుగు దినపత్రికలో SREECHAKRA NewsTV ల్లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను.
జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం..
ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509

సంపుటి 10 | సంచిక 305 | కర్నూలు | శుక్రవారం డిసెంబర్ 05 2025 SREECHAKRA TELUGU DAILY పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# ఆరు కంపెనీలకు ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాలు

**రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదం**
**పెట్టుబడులపై పోర్టల్ ద్వారా నిరంతర పర్యవేక్షణ**
**సిఐఐ సదస్సుకు ముందు తరవాత 50శాతం ప్రక్రియ మొదలు**
**చంద్రబాబు అధ్యక్షతన 13వ ఎస్ఐపీబీ సమావేశం**
**వివరాలు వెల్లడించిన మంత్రులు భరత్, దుర్గేశ్**

అమరావతి,డిసెంబరు4: ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాల కింద ఆరు కంపెనీలకు రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. పెట్టుబడులపై పోర్టల్ ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని నిర్ణయించారు. నిర్ణీత కాలపరిమితిలో ఎంవోయూల అమలుకు వీలుగా చర్యలు చేపట్టాలని తీర్మానించారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 13వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. అనంతరం మంత్రులు టీజీ భరత్, కందుల దుర్గేశ్ మీడియాతో మాట్లాడారు. సీఐఐ సదస్సు, అంతకుముందు ఒప్పందాల్లో 50శాతం మేర పక్రియ మొదలైనట్లు తెలిపారు. పెట్టుబడుల ద్వారా 16.13 లక్షల మందికి ఉపాధి కలగనుంది. దావోస్ ఫోరమ్‌కు ముందే వీలైనన్ని శంకుస్థాపనలు జరగాలని ఎస్ఐపీబీ నిర్ణయించింది. రూ. వెయ్యి కోట్లకు పైగా పెట్టుబడులకు డెడికేటెడ్ అధికారిని ప్రభుత్వం నియమిస్తుంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. విశాఖ పరిధిలో రూ.1.69 లక్షల కోట్ల పెట్టుబడుల పక్రియ మొదలైంది. అమరావతి పరిధిలో రూ.87 వేల కోట్లు, తిరుపతి పరిధిలో రూ.73 వేల కోట్ల పెట్టుబడులకు పక్రియ మొదలైంది. తాజా సమావేశాల్లో రూ.8.29 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. 45 రోజుల్లో క్షేత్రస్థాయిలో అమలయ్యేలా కార్యాచరణ రూపొందిస్తాం. రూ.13.25 లక్షల కోట్లకు సంబంధించి ఎంవోయూలు జరిగాయి. పర్యాటక రంగంలో రూ.21 వేల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు జరిగాయి. విద్యుత్ రంగంలో రూ.4.54 లక్షల కోట్లు, ఇండస్ట్రీస్, కామర్స్‌లో రూ.2.02లక్షల కోట్లు, ఐటీ రంగంలో



రూ.1.22 లక్షల కోట్లు, ఫుడ్ ప్రాసెసింగ్‌లో రూ.8,519 కోట్లు, సీఆర్‌డీఏకు సంబంధించి రూ.45 వేల కోట్లు, మారిటైమ్ బోర్డు కింద రూ.1.6 లక్షల కోట్ల మేర ఎంవోయూలు కుదిరాయి' అని మంత్రి టీజీ భరత్ తెలిపారు. ఎనర్జీ సెక్టర్‌లో 40శాతం ఎంవోయూలు జరిగాయని మంత్రి టీజీ భరత్ వ్యాఖ్యా నించారు. పోర్టల్‌లో ఎంవోయూలు అప్‌లోడ్ చేశామని.. ఇవీ ఏ స్థాయిలో ఉన్నాయో ఎప్పటికప్పుడు తెలిసేలా ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరానికి వెళ్లే లోపు వీలైనన్ని గ్రౌండ్ అయ్యేలా చూడాలని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. జనవరి 18వ తేదీలోగా గ్రౌండ్ చేయడం ద్వారా రూ. 1000 కోట్ల పెట్టుబడి ఏపీకి వస్తే వారికి ఓ ఆఫీసర్ ప్రత్యేకంగా ఫాలోఅప్ అవుతారని చెప్పుకొచ్చారు మంత్రి టీజీ భరత్. ప్రపంచం మొత్తంలో విశాఖపట్నంలో ఏర్పాటు చేసే గూగుల్‌కు ఒక బజ్ వచ్చిందని వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో తాము ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మంత్రులు, పారిశ్రామిక వేత్తలు, అధికారులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకున్నారని తెలిపారు. విశాఖపట్నం సమ్మిట్‌లో 30శాతం గ్రౌండ్ అయితే ఏపీ అద్భుతాలు సాధించినట్లేనని వివరించారు. ఈ పరిశ్రమలు అన్ని గ్రౌండ్ అయ్యేలా చూడాల్సిందేనని చంద్రబాబు ఆదేశించారని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో కూడా భారీగా ఎంవోయూలు జరిగాయని గుర్తుచేశారు. పెద్దఎత్తున వివిధ రంగాల్లో పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లోనే కాకుండా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను ఈ 18 నెలల్లో ఇచ్చామని మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. రూ.20,440 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని అన్నారు. 26 సంస్థలు తమ యూనిట్ల ఏర్పాటుకు అంగీకరించాయని వివరించారు.

విశాఖ సమ్మిట్ ద్వారా 50వేల ఉద్యోగాలు వస్తాయని భావించామని అన్నారు. తమ ప్రభుత్వం ద్వారా ఎర్లిబర్డ్ ఇన్సెంటివ్‌లు కూడా ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. ఎంవోయూలు సరైన దిశలో అమలు చేయడానికి సీఎం, మంత్రివర్గ ఉపసంఘం, మంత్రులు ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. వీటన్నింటిని వరల్డ్ ఎకనామిక్ ఫోరంతో ప్రెజంట్ చేయడానికి కృషి చేయాలని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. ఇన్నిపెట్టుబడులు రావడానికి కారణం తమ ప్రభుత్వానికి పెరిగిన క్రెడిబిలిటీనే కారణమని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు.

## జగన్ ఏనాడైనా సమస్యలు పట్టించుకున్నారా?

**ఎపిలో ఎన్నిరోజులు ఉంటున్నారో చెప్పగలరా**
**హోంమంత్రి అనిత ఘాటు విమర్శలు**

విజయనగరం,డిసెంబరు4: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదవి పోయిన తర్వాత ఏపీలో జగన్ ఎన్ని రోజులు ఉన్నారో చెప్పాలని అన్నారు. ఆయన తమ ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని సవాల్ విసిరారు. గురువారం విజయనగరంలో హోంమంత్రి అనిత పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో



హోంమంత్రి అనిత మాట్లాడారు. జగన్ హయాంలో ప్రజా సమస్యలను పరిష్కరించకుండా గాలికొదిలేశారని మండిపడ్డారు. ధాన్యం అమ్మిన రైతులకు 24 గంటల్లోగా డబ్బులు జమ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని చెప్పుకొచ్చారు. టిడ్కో ఇళ్లు పేదలకు అందకుండా చేసిన పాపం జగన్‌దని.. లబ్దిదారులకు టిడ్కో ఇళ్లు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదని తెలిపారు. ఆయుధాలు విడిచిపెట్టి మావోయిస్టులను లొంగిపోవాలని కోరుతున్నామని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలను అడ్డుకోలేమని... ఆపదలో ఉన్న వారిని సకాలంలో ఆదుకుంటామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

## గుర్తింపు కోసం నేను పనిచేయను..

**ప్రజల కోసం మాత్రమే పనిచేస్తా.**
**నాకు పదవి అలంకరణ కాదు.. ఓ బాధ్యత**
**ప్రజలకు సేవలందించడానికి డీడీవో ఆఫీసులు**
**చిత్తూరు పర్యటనలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్**



చిత్తూరు,డిసెంబరు4:గుర్తింపు కోసం నేను పనిచేయను.. ప్రజల కోసం మాత్రమే పనిచేస్తా. నాకు పదవి అలంకరణ కాదు.. ఓ బాధ్యత అని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే గ్రామీణాభివృద్ధిశాఖ పని అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ అన్నారు. చిత్తూరులో డివిజనల్ అభివృద్ధి అధికారి డీడీవో కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అదే కార్యక్రమంలో వివిధ జిల్లాల్లోని 77 డీడీవో కార్యాలయాలకు పవన్ వర్చువల్‌గా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏపీ వ్యాప్తంగా కొత్త డివిజన్ డెవలప్‌మెంట్ ఆఫీసుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పవన్ పాల్గొన్నారు. వర్చువల్ విధానంలో రాష్ట్ర వ్యాప్తంగా డీడీవో కార్యాలయాలను ప్రారంభించారు. పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి సంస్కరణలో భాగంగా రాష్ట్రంలో 77 డీడీవో ఆఫీసులను ప్రారంభించాం అని, విస్తృతంగా ప్రజలకు సేవలందించడానికి డీడీవో ఆఫీసులు ఉపయోగపడుతాయన్నారు. సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించడానికి ఈ కార్యాలయాలు ఉపయోగపడతాయి పవన్ కళ్యాణ్ చెప్పారు. కూటమి ప్రభుత్వం కేంద్రానికి బలం అయ్యింది. కార్యకర్తలకు గుర్తింపు కష్టపడితే వస్తుంది. ప్రభుత్వ ఉద్యోగి ఇంటిలో పదోన్నతులపై ఎంతో ఆసక్తి ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగులకు పదోన్నతులనేది చాలా కీలకం. ఉద్యోగుల పాత్ర తెలుసు కాబట్టి పదివేల మంది ఉద్యోగులకు ఒకేసారి పదోన్నతులు కల్పించాం. గోంతు లేని వారికి మనం గోంతు అవ్వాలి, వారికోసం బలంగా నిలబడాలి. జీవితంలో రిస్క్ తీసుకుంటునే విజయం సాధించగలం.

## రాష్ట్రాన్ని దివాళా తీయించిన జగన్ చిలకపలుకులు

**అసెంబ్లీకి వస్తే ఏం చేస్తున్నామో చర్చించే వారం**
**జగన్ విమర్శలపై మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర**

మంగళగిరి,డిసెంబరు4: దుష్ప్రచారం చేయడం జగన్‌కు ఆనవాయితీగా వస్తోందని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. జగన్ హయాంలో ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారని మండిపడ్డారు.అసెంబ్లీకి వచ్చి చర్చించే ధైర్యం లేని వ్యక్తి జగన్ అన్నారు. రాష్ట్రాన్ని అప్పులపాటు చేసి ఇప్పుడు ఎదురుదాడి చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధిలో ముందుకెళ్తుంటే విషం చిమ్మేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. మంగళగిరిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నకిలీ మద్యం కేసులో నిందితుడైన జోగి



రమేశ్, పల్నాడు జంట హత్యల కేసులో నిందితుడైన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి లాంటి వారిని అద్భుత వ్యక్తులుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. పరకామణి కేసు నిందితులను సమర్థిస్తూ భక్తుల మనోభావాలను జగన్ దెబ్బ తీస్తున్నారు. పరిశ్రమల ద్వారా ఉపాధి కల్పించాలనే తపనతో కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. దుష్ప్రచారం చేస్తున్న జగన్‌ను ప్రజలు ఛీకొట్టి తరిమేశారు. గత ఐదేళ్లపాటు రైతులను పట్టించుకోని వైకాపాకి.. ఇప్పుడు వారి గురించి మాట్లాడే అర్హత లేదు. రైతులు తమ పంటలకు గిట్టుబాటు ధర రాక గతంలో తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు రైతు పండించిన పంట మిల్లర్లకు చేరిన 24 గంటల్లోగా నగదును వారి ఖాతాల్లో జమ చేస్తున్నాం అని కొల్లు రవీంద్ర అన్నారు.

## నాణానికి రెండో వైపు చూడాలి

**చంద్రబాబు పాలనలో రైతుల అధోగతి**
**వ్యవసాయాన్ని దండగలా మార్చారు**
**మొంథా తుపాన్ బాధిత రైతులకు మొండిచేయి**
**మా హయాంలో రైతులకు ఉచితీ బీమా అమలు**
**అగమ్య గోచరంగా కౌలు రైతుల పరిస్థితి**
**విశాఖ స్టీల్ ప్లాంట్‌పై అప్పుడో మాట..ఇప్పుడో మాట**
**సేవ్ ఆంధ్రా కార్యక్రమంలో వైఎస్ జగన్**



అమరావతి,డిసెంబర్ 3(: నాణెలినికి రెండో వైపు ఎలా ఉందో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని వైసిపి అధినేత వైఎస్ జగన్ అన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలని.. రైతులు పరిస్థితి చూస్తుంటే సేవ్ ఆంధ్రప్రదేశ్ అన్నట్టుగా ఉందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ' సేవ్ ఆంధ్రా ' పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో జగన్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వమైనా రైతులను సంతోషపెట్టాలి.. రైతు సంతోషంగా ఉంటేనే రాజ్యం సంతోషంగా ఉంటుందన్నారు.పండుగలా ఉండాల్సిన వ్యవసాయాన్ని చంద్రబాబు హయాంలో దండగలా మారింది. మొంథా తుపాను ఇంకా కళ్లముందే కదలాడుతోంది. మొంథా తుపానుపై ఎంత బిల్డప్ ఇచ్చారో చూశాం. మొంథా తుపాన్ పీకను పట్టుకుని విసిరేసినట్లు బిల్డప్ఇచ్చారని అంటూ వైఎస్ జగన్ దుయ్యబట్టారు. మా హయాంలో రైతులకు ఉచిత పంటల బీమా హక్కుగా లభించింది. చంద్రబాబు ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఇన్‌ఫుట్ సబ్సీడీల మాటే ఎత్తరు. ఈ 19 నెలల పాలనలో 17 సార్లు ప్రకృతి వైపరీత్యాలు సంభవించాయి. రాష్ట్రంలో 84 లక్షల మంది రైతులు ఉంటే 19 లక్షల మందికి మాత్రమే పంటల బీమా ఉందని వైఎస్ జగన్ పేర్కొన్నారు. బాబు పాలనలో రైతుల జీవితాలు ఛిన్నాభిన్నమయ్యాయి. రూ.1100 కోట్ల ఇన్‌ఫుట్ సబ్సీడీ బకాయిలు ఉన్నాయి. మా హయాంలో హక్కుగా ఉచిత పంటల బీమా ఇచ్చాం. మా హయాంలో ఉచిత పంటల బీమా కింద రూ.7800 కోట్లు ఇచ్చాం. ఉచిత పంటల బీమాకు బాబు ఉరేశారు. బాబు పాలనలో కౌలు రైతుల పరిస్థతి దయనీయంగా ఉందని జగన్ అన్నారు. ?. రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం గురించి చాలా విషయాలు తెలియాల్సి ఉందన్నారు. నాణెలినికి రెండో వైపు ఎలా ఉందో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రం మొత్తం దేశం వైపు చూడాలని కోరారు. వైసిపి హయాంలో పండుగలా వ్యవసాయం ఉందని చెప్పారు. 62 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని తెలిపారు. చంద్రబాబు హయాంలో వ్యవసాయం దండుగగా మారిందన్నారు. మొంథా తుపానును చంద్రబాబు, లోకేష్, పవన్‌లే ఆపినట్లు బిల్డప్ ఇచ్చారని విమర్శించారు. తుపాను తర్వాత కూడా రైతులకు న్యాయం చేయలేదు అని చెప్పారు. నష్టపోయిన రైతులకు పైసా సాయం అందించలేదని, పైగా పంట నష్టాన్ని దారుణంగా తగ్గించారని ఆరోపించారు.

## అమరావతి రెండో విడత ల్యాండ్ పూలింగ్

**2500 ఎకరాలలో అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు**
**యండ్రాయిలో గ్రామసభలో రైతులతో ముఖాముఖిలో నారాయణ**

పల్నాడు,డిసెంబర్ 3: అమరావతి కోసం రెండో విడత ల్యాండ్ పూలింగ్ పక్రియ గురువారం ప్రారంభమైంది. ఇందులో భాగంగా అమరావతి మండలం యండ్రాయిలో గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. రెండో విడతలో అమరావతి మండలంలో నాలుగు గ్రామాలకు చెందిన రైతుల నుంచి అధికారులు భూమిని సేకరించనున్నారు. ముందుగా యండ్రాయి గ్రామంలో



ల్యాండ్ పూలింగ్ పక్రియను అధికారులు మొదలుపెట్టారు. ఈ సందర్భంగా అమరావతి కోసం యండ్రాయి రైతు నంబూరి బలరాం 4 ఎకరాల భూమిని ఇచ్చారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సమక్షంలో మంత్రి నారాయణకు పొలం పత్రాలను రైతు నంబూరి అందజేశారు. గత వైసీపీ ప్రభుత్వం గుత్తేదారులకు బిల్లులు చెల్లించకపోవడంతో రాజధాని నిర్మాణం ఆలస్యమైందని ఈ సందర్భంగా మంత్రి నారాయణ విమర్శించారు. గుత్తేదారులకు చెల్లించాల్సిన బకాయిలు ఇచ్చి మళ్లీ రాజధాని పనులు ప్రారంభించే సమయానికి వర్షాలు ముంచెత్తాయని తెలిపారు. అంతర్జాతీయ రాజధాని నిర్మాణంలో భాగంగా స్మార్ట్ ఇండస్ట్రీలు, ఇంటర్నేషనల్ విమానాశ్రయం, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారని అన్నారు. రెండో విడతలో రైతులు ఇచ్చే 7000 పైగా ఎకరాల భూముల్లో 2500 ఎకరాలలో అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. గతంలో భూ సమీకరణ సమయంలో రాజధాని రైతుల విషయంలో అనుసరించిన విధానాన్నే ఇక్కడ కూడా అమలు చేస్తామని చెప్పారు. ట్రంకు రోడ్లు, ప్రధాన రహదారులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# సంపాదకీయం

## సంస్కరణలా కార్మికుల హక్కులను కత్తిరించడమా

ప్రతి ఒక్కరూ జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదగాలని అనుకుంటారు. కానీ అందరూ అనుకున్న గమ్యాన్ని చేరుకోలేరు. అయితే ఆర్థిక అవసరాలు, కుటుంబ పరిస్థితుల కారణంగా ఒక్కోసారి చిన్న ఉద్యోగం అయినా చేయాల్సి వస్తుంది. ఇలాంటి సమయంలో ఎక్కడైనా ఉద్యోగ అవసరం ఉంటే వెంటనే అక్కడికి వెళ్లి జాబ్ కోసం అడుగుతూ ఉంటారు. అయితే మొన్నటి వరకు చిన్న ఉద్యోగం చేసే వారికి ఎలాంటి ప్రయోజనాలు లేవు. కానీ కొత్తగా లేబర్ కోడ్ అందుబాటులోకి వచ్చిన తర్వాత వీరికి అనేక ప్రయోజనాలు కలుగుతున్నాయి. కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల ముసాయిదా నిబంధనలు త్వరలోనే ప్రీ-పబ్లిష్ అవుతాయని కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ బుధవారం చెప్పారు. వాటిని పూర్తి స్థాయిలో అమలు చేయడం వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ప్రారంభమవుతుందన్నారు.ఒక షాప్ లేదా చిన్న సంస్థలో ఉద్యోగం అంటే కేవలం పనికి తగిన జీతం ఇచ్చేవారు. ఎలాంటి ప్రయోజనాలు ఉండేవి కావు. కనీసం వారు ఉద్యోగం చేస్తున్నట్లు ఎలాంటి గుర్తింపు లేదా ఐడెంటిటీ ఉండేది కాదు. కానీ కొత్తగా వచ్చిన లేబర్ కోడ్ ప్రకారం ఏ సంస్థ అయినా ఉద్యోగిని నియమించుకుంటే ఖచ్చితంగా అపాయింట్మెంట్ లెటర్ ఇవ్వాల్సిందే. అపాయింట్మెంట్ లెటర్ లేకుండా ఎవరినీ నియమించుకోవడానికి ఆస్కారం లేదు. ఈ అపాయింట్మెంట్ లెటర్ ద్వారా ఉద్యోగికి గుర్తింపు ఉండడంతో పాటు ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్ లా ఉపయోగపడుతుంది. అతను ఇక్కడ ఎన్నాళ్లపాటు చేశాడో.. దాని ఆధారంగా మరో ఉద్యోగాన్ని కూడా పొందే అవకాశం ఉంటుంది.అంతేకాకుండా అపాయింట్మెంట్ లెటర్లో ఉద్యోగికి సంబంధించిన ప్రయోజనాలు ఉంటాయి. 20 మంది ఉద్యోగులు ఉన్న చిన్న సంస్థలో ఇప్పటివరకు ఈపీఎఫ్ ఏర్పాటు చేసేవారు. కానీ ఇప్పుడు ప్రతి ఉద్యోగికి ఈపీఎఫ్ ఉండాల్సిందేనని కొత్త లేబర్ కోడ్ తెలుపుతోంది. అలాగే ఆర్గనైజ్డ్, అన్ ఆర్గనైసేడ్ సంస్థల్లో ఉన్న ఉద్యోగికి కనీస వేతనం ఇవ్వాలని తెలిపింది. గతంలో వారు నిర్ణయించుకున్న జీతం మాత్రమే ఇచ్చేవారు. కానీ ఇప్పుడు లేబర్ కోడ్ యాక్ట్ ప్రకారం గా జీతం ఇవ్వాల్సి ఉంటుంది. ఈ జీవితంలో ఎక్కువ భాగం పిఎఫ్, గ్రాట్యుటీ కి వెళ్తుంది. దీర్ఘకాలంలో ఇది ఉద్యోగులకు అనేక రకాల ప్రయోజనాలను అందిస్తుంది.మొన్నటివరకు గిగ్ వర్కర్లు, ఫ్రీలాన్స్ సర్వీస్ చేసే వారికి ఎలాంటి ప్రయోజనాలు ఉండేవి కావు. కానీ ఇప్పుడు వీరికి సైతం సామాజిక భద్రతను కలిగిస్తున్నాయి. వీరికి లైఫ్ ఇన్సూరెన్స్, డిజేబులిటీ కవర్, హెల్త్ సపోర్ట్ వంటి ప్రయోజనాలు ఉండనున్నాయి. గతంలో గ్రాట్యుటీ రావాలంటే కనీసం ఐదు సంవత్సరాల పాటు ఒక సంస్థలో పనిచేయాల్సి ఉండేది. కానీ ఇప్పుడు ఒక ఏడాది పని చేసినా కూడా గ్రాట్యూటీ లభిస్తుంది. ఇది ఉద్యోగి సంస్థ నుంచి వెళ్ళిపోయే సమయంలో ఆర్థిక అవసరాలను తీరుస్తుంది. అలాగే ఓవర్ టైం పనిచేసే వారికి అదనంగా ఆదాయం ఇవ్వాలని కూడా కొత్త లేబర్ కోడ్ తెలుపుతోంది. ఈ రకంగా అదనంగా పనిచేసిన వారి కి ప్రయోజనాలు కలగనున్నాయి.దశాబ్దాలుగా అమల్లో ఉన్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చడం ద్వారా దేశంలో అత్యంత ప్రభావవంతమైన ఆర్థిక సంస్కరణలను అమలు చేయనున్నట్లు భారత ప్రభుత్వం గతవారం ప్రకటించింది.దీని కారణంగా, కార్మిక నిబంధనల సంఖ్య 1,400 నుంచి దాదాపు 350కి తగ్గింది. కంపెనీలు పూరించాల్సిన ఫారమ్‌ల సంఖ్య 180 నుంచి 73కి తగ్గింది. దీంతో, వాణిజ్య నియంత్రణ భారం చాలావరకు తగ్గుతుంది.ఈ చట్టాలను 2020లోనే పార్లమెంట్ ఆమోదించింది. కానీ, ఐదేళ్ల జాప్యం, రాజకీయ చర్చల తర్వాత, ఇప్పుడు దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయి.పాత కార్మిక నిబంధనలు చాలా కఠినంగా ఉన్నాయని, తయారీ రంగ మందగమనానికి అవే కారణమని నిందించిన కంపెనీలు.. ఈ సంస్కరణలను స్వాగతించాయి. ముఖ్యంగా ట్రంప్ 50 శాతం సుంకాల నేపథ్యంలో ఆర్థిక సంస్కరణలను వేగవంతం చేయాలనే ప్రభుత్వ ధోరణిలో ఇది భాగం. దేశంలో వ్యాపారాన్ని సులభతరం చేయడానికి, మరిన్ని విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించడానికి, జీవీసీ (గ్లోబల్ వాల్యూ చైన్)లో విలీనం కావడానికి భారత్ ఆసక్తిగా ఉందనేదానికి ఇదో ముఖ్యమైన సంకేతమని బ్రోకింగ్ హౌస్ నోమురా అభిప్రాయపడింది.మరోవైపు, కార్మిక సంఘాలు వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ కోడ్‌లను "స్వాతంత్ర్యం తర్వాత కార్మికులు కష్టపడి సాధించుకున్న హక్కులను కాలరాసే దుందుడుకు చర్య"గా అభివర్ణిస్తున్నాయి.కార్మిక చట్టాలలో మార్పులు దేశవ్యాప్తంగా నిరసనలకు దారితీశాయి. బుధవారం దిల్లీలో వామపక్ష ట్రేడ్ యూనియన్ల నేతృత్వంలో జరిగిన ప్రదర్శనలో సుమారు 200?300 మంది పాల్గొన్నారు. కొత్త చట్టాలు కార్మికులకు కాదు, యజమానులకే ఉపయోగకరమని 33 ఏళ్ల ఫ్యాక్టరీ కార్మికుడు ఆకాశ్‌దీప్ సింగ్ అన్నారు.నిరసనలో పాల్గొన్న చాలామంది ఇదే ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంస్కరణలు.. కాలం చెల్లిన కార్మిక చట్టాల ఆధునీకరణకు, నిబంధనల అమలును సరళతరం చేసేందుకు, కార్మికుల హక్కుల సంరక్షణకు ఉద్దేశించినవని ప్రభుత్వం చెబుతోంది. కొత్త చట్టాలు దేశంలో పెరుగుతున్న గిగ్ వర్క్‌ఫోర్స్‌కు మొదటిసారిగా చట్టపరమైన గుర్తింపును ఇస్తాయని అంటోంది.కార్మికులకు అనుకూలమైన పలు అంశాలు: కంపెనీలు అపాయింట్‌మెంట్ లెటర్లు ఇవ్వడం, అందరికీ ఒకేరకమైన కనీస వేతనాలు, 40 ఏళ్లు పైబడిన కార్మికులకు ఉచిత వార్షిక ఆరోగ్య పరీక్షలు, లింగ భేదం లేకుండా వేతనం వంటివి స్వాగతించదగినవి.నిబంధనల అమలు భారం తగ్గడం, మెరుగైన సామాజిక భద్రత, గిగ్ వర్కర్లనూ చేరుస్తూ "ఉద్యోగి" నిర్వచనాన్ని విస్తరించడం వంటి సంస్కరణలు దేశంలో విస్తృతమైన అసంఘటిత ఆర్థిక వ్యవస్థను సంఘటిత వ్యవస్థలోకి తెచ్చేందుకు సాయపడతాయని నిపుణులు అంటున్నారు.కొత్త కోడ్‌లు పాత చట్టాలలోని అనేక అసమానతలను పరిష్కరిస్తాయని నీతి ఆయోగ్ మాజీ చైర్మన్, ఆర్థికవేత్త అరవింద్ పనగారియా అభిప్రాయపడ్డారు."

# ఆదోని జిల్లా ప్రకటించాలి..

**కాంగ్రెస్ పార్టీడిప్యూటీ తాహసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు**

**పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందాలి అంటే ఆదోని ని జిల్లా చేయాలి**

**ఎమ్మిగనూరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఖాసిం వలి**

ఎమ్మిగనూరు , ప్రతినిధి ఎమ్మిగనూరు కరువు వలసలకు నిలయం అయినా పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందాలి అంటే ఆదోని ని జిల్లా చేయాలి అని ఎమ్మిగనూరు కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ కోఆర్డినేటర్ ఖాసిం వలి ఎన్ ఎస్ యు వై విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు విరేష్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం డిప్యూటీ తాసిల్దార్ వీరేంద్ర గౌడ్ కు వినతిపత్రం ఇచ్చారు .అనంతరం వారు మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో అత్యంత వెనుకబడిన కర్నూలు జిల్లాలోని పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందాలి అన్న , విద్య వైద్యం అందాలన్నా పరిశ్రమలు రావాలన్న ఆదోని ని జిల్లా గా ప్రకటించాలి వారు డిమాండ్ చేశారు ముఖ్యంగా ఆదోని డివిజన్లో వలసలు కరువు తగ్గి పేద బడుగు బలహీన వర్గాల బ్రతుకులో మారాలంటే ఆదోని జిల్లా చేయాల్సిందే అని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే రాష్ట్ర మంత్రి టీజీ భారత్ సొంత ప్రాంతమని చెప్పుకునే ఆదోనిని కొత్త జిల్లా చేయాలని స్పందించకపోవడం ఆశాస్పదమని వారు అన్నారు ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఎమ్మిగనూరు ,మంత్రాలయం ,పత్తికొండ ,ఆలూరు ,ఆదోని ని కలిపి ఆదోనిని కొత్త జిల్లాగా చేసేంతవరకు పోరాటం చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అన్ని నియోజకవర్గాల తో కలిసి సోమవారం మద్దతు కల్పించి దీక్షలో కూర్చుంటామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పశ్చిమ ప్రాంత అభివృద్ధికి ఎల్లప్పుడు కట్టబడి ఉందని తెలిపారు. కూటమి ప్రభుత్వం మరియు అధికారుల స్పందించి ఆదోని జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షబ్బీర్, కాసిం, గణేష్, ముస్తఫా, అహ్మద్ భాషా, శేషాద్రి,పరమేశ్వర, ఉసమా తదితరులు పాల్గొన్నారు

# రహదారి కనెక్టివిటీ సమస్యలపై పార్లమెంటులో ప్రశ్నించిన తిరుపతి ఎంపీ గురుమూర్తి

చెన్నై, తిరుపతి యాక్సెస్ కంట్రోల్ హైవే ప్రాజెక్ట్ ప్యాకేజ్ 2కు సంబంధించిన ప్రజా ప్రయోజన అంశాలపై లోక్‌సభలో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇచ్చింది. ఈ మార్గంలో గ్రామాలు, కాలనీలు, ప్రభుత్వ సంస్థలు, యాత్రికుల సౌకర్యం దృష్ట్యా అదనంగా ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు, వెహికల్ అండర్‌పాస్‌లు, లైట్ వెహికల్ అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్లు వంటి కనెక్టివిటీ సౌకర్యాలు అవసరమని ఎంపీ గతంలోనే కేంద్ర రహదారుల శాఖ దృష్టికి తీసుకెళ్లారు.ఈ నేపథ్యంలో గురువారం పార్లమెంటులో ఎంపీ అడిగిన ప్రశ్నకు కేంద్ర రహదారి రవాణా మంత్రి నితిన్ గడ్కరీ సమాధానం ఇస్తూ యాక్సెస్ కంట్రోల్డ్ హైవేలో ఇప్పటికే రెండు వైపులా సర్వీస్ రోడ్లు, కీలక ప్రాంతాల్లో అనేక వెహికల్ అండర్‌పాస్‌లు, లైట్ వెహికల్ అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్లు, వెహికల్ ఓవర్ పాస్‌లు, ఎంట్రీ, ఎగ్జిట్ ప్రణాళికలో భాగంగా అమలు జరుగుతున్నాయని తెలిపారు.అయితే జనసాంద్రత అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఇంకా మెరుగైన కనెక్టివిటీ కోసం ఎంపీ గురుమూర్తి సూచించిన కొన్ని అంశాలను కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పరిశీలించింది. ఇందులో భాగంగా తిరుపతి పరిధిలోని ఇందిరమ్మ కాలనీ సమీపంలోని టయోటా షోరూమ్, కొత్రమంగళం వద్ద అదనపు వాహన అండర్‌పాస్ నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.ఈ కొత్త అండర్‌పాస్ సమీప గ్రామాల ప్రజల రాకపోకలకు ఎంతో తోడ్పడుతుంది. అయితే యాక్సెస్ కంట్రోల్ హైవేల భద్రతా ప్రమాణాల ప్రకారం ఎక్కువ ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు ఏర్పాటు చేయడం ప్రమాదకరమని, అది ట్రాఫిక్ వేగాన్ని నియంత్రిస్తుందని కేంద్రం స్పష్టం చేసింది. దీంతో తాజ్ హోటల్, కలెక్టర్ కార్యాలయం సమీపంలో కోరిన ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు సాంకేతికంగా సాధ్యం కాదని మంత్రి తెలిపారు. ఇప్పటికే సమీపంలో ఉన్న ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను వినియోగించుకోవచ్చని వివరించారు.ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా తడుకు, వి.కె.ఆర్.పురం, నేతంకండ్రిగ, పుత్తూరు, అవిలాల, తూకివాకం, ఎలమండ్యం, మల్లవరం, తొండవాడ తదితర అనేక గ్రామాలకు కనెక్టివిటీ కల్పించే నిర్మాణాలు ఇప్పటికే ప్రణాళికలో ఉన్నాయని కేంద్రం తెలిపింది. తిరుపతి, రేణిగుంట, చెన్నై మార్గంలో ప్రయాణించే వాహనాలకు అవసరమైన అన్ని ప్రధాన ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలు కూడా ప్రస్తుతం ప్రతిపాదనల్లో ఉన్నయని ప్రభుత్వ సమాధానంలో పేర్కొన్నారు. స్థానిక ప్రజల అవసరాల మేరకు తిరుపతి ఎంపీ గురుమూర్తి ప్రస్తావించిన అంశాలను పరిశీలించి, సాధ్యమైన చోట్ల అదనపు సౌకర్యాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది. భద్రతా నిబంధనలు అనుమతించని చోట్ల ప్రత్యామ్నాయ మార్గాలను సూచిస్తూ ప్రాజెక్ట్‌ను వేగంగా పూర్తి చేస్తామని మంత్రి నితిన్ గడ్కరీ భరోసా ఇచ్చారు.

# కార్మిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు -ఏఐటీయూసీ


బద్వేలు ,కార్మిక వర్గం హక్కులను హరించేందుకు కార్పొరేట్లకు మేలు చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకుంటున్నాయని ఈ విధానాలకు వ్యతిరేకంగా బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగసుబ్బారెడ్డి తెలిపారు.గురువారం స్థానిక హోచిమిన్ భవన్ యందు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జీ వేణుగోపాల్ అధ్యక్షతన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ కార్మికవర్గం దశాబ్దాలుగా అశేష త్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కులను కార్పొరేట్లకు తాకట్టు పెట్టి వారి ప్రయోజనాల కోసం పాలక ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్పొరేట్ల ప్రయోజనాల కోసం కార్మిక హక్కులు కాలరాస్తూ 29 కార్మిక చట్టాల స్థానంలో 4 లేబర్ కోడ్లు తీసుకొచ్చిందని కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని చంద్రబాబు కూటమి ప్రభుత్వం పనిగంటలు పెంచుతూ అసెంబ్లీలో చట్టం చేయడం దుర్మార్గమన్నారు. కార్మికులకు నష్టం చేసి యాజమాన్యాలకు లాభం చేకూర్చే విధంగా కార్మిక చట్టాలను మార్పు చేయడం రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండించారు. కనీస వేతన చట్ట ప్రకారం ప్రతి ఐదేళ్లకు పెంచాల్సిన కనీస వేతనం పెంచడం మానేశాయని, ఇప్పటికి మూడుసార్లు పెరగాల్సిన జీతాన్ని కార్మికులు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ అంగన్వాడీ ఆశ తదితర ప్రభుత్వ స్కీమ్ వర్కర్సు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.

# జాతి వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన యోధుడు, నల్లజాతి సూరీడు, భారతరత్న నెల్సన్ మండేలా

**-నేడు ఆయన వర్ధంతి**

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

జాతి వివక్షకు వ్యతిరేకంగా జరిపిన పోరాటంలో జరిగిన ఒక మారణకాండకు సంబంధించి 27 సంవత్సరాలపాటు "రోబెన్" అనే ద్వీపంలో జైలు శిక్షను అనుభవించిన మండేలా, 20వ శతాబ్దపు అత్యంత సుప్రసిద్ధులైన ప్రపంచ నాయకులలో ఒకరిగా గుర్తింపు పొందారు. దీంతో ఆయన, జాతి వివక్షకు వ్యతిరేకంగా జరిపే పోరాటాలకు, వర్ణ సమానతకు ఒక సంకేతంలాగా నిలిచారు. జీవిత



వివరాలను చూస్తే... నెల్సన్ రోలిహ్లాహ్లా మండేలా, దక్షిణాఫ్రికా దేశ మాజీ అధ్యక్షుడు. కేప్ ప్రాంతంలోని ఉమటా జిల్లా, మవెజో అనే ఊర్లో 1918, జూలై 18వ తేదీన ఈయన జన్మించారు. దక్షిణాఫ్రికాకు పూర్తి స్థాయి ప్రజాస్వామ్యంలో ఎన్నికైన మొట్టమొదటి నాయకుడిగా ఈయన కీర్తి గడించారు. అధ్యక్షుడు కాకముందు ఇతను జాతి వివక్ష వ్యతిరేఖ ఉద్యమకారుడిగా, ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్‌కు, దానికి సాయుధ విభాగం అయిన "ఉంకోంటో విసిజ్వే"కు అధ్యక్షుడిగా పనిజేశారు.ఫిబ్రవరి 11, 1990లో జైలునుండి విడుదల అయిన తరువాత నెల్సన్ మండేలా రాజకీయంగా తన లక్ష్యాన్ని సాధించడానికి, దేశంలో నెలకొన్న జాతి వైర్యాన్ని నివారించడానికి, అందరి మధ్య సయోధ్య పెంచడానికి కృషి చేశారు. తన పూర్వపు శత్రువులనుండి కూడా ప్రశంసలు అందుకొన్నారు. వందకు పైగా అవార్డులు, సత్కారాలతో వివిధ దేశాలు, సంస్థలు ఈయనను గౌరవించాయి. వాటిలో 1993లో లభించిన నోబెల్ శాంతి బహుమతి ముఖ్యమైనది. స్వదేశంలో మండేలాను "మదిబా" అని వారి తెగకు సంబంధించిన గౌరవసూచకంతో పిలుస్తుంటారు.జాతిపిత మహాత్మా గాంధీ బోధించిన శాంతియుత విధానాలు, అహింస, శత్రువును సంస్కారయుతంగా ఎదుర్కొనే పద్ధతి తనకు ఎంతో స్ఫూర్తినిచ్చాయని మండేలా చాలాసార్లు వెల్లడించారు. భారత దేశం కూడా మండేలాను "జవహర్‌లాల్ నెహ్రూ అంతర్జాతీయ సయోధ్య బహుమతి"తో సత్కరించింది.అలాగే... 1990లో భారత ప్రభుత్వం మండేలాకు మనదేశపు అత్యున్నత పురస్కారం అయిన భారతరత్నను ప్రకటించింది. మన దేశం నుంచి ఆయనకు ఎంతో గౌరవం లభించిందన్న దానికి నిదర్శనంగా అనేక విగ్రహాలు కూడా చాలాచోట్ల నెలకొల్పబడ్డాయి. కొన్ని కూడళ్ళకు, రోడ్లకు మండేలా పేరు పెట్టారు. ఢిల్లీలో కూడా ఆయన పేరుతో ఒక "నెల్సన్ మండేలా రోడ్" ఉంది.అదలా ఉంచితే... 1994లో మండేలా తన 77 సంవత్సరాల వయసులో అధ్యక్ష పదవిని చేబట్టి ఆ పదవిని అలంకరించిన వారిలో అతి పెద్ద వయస్కుడయ్యారు. రెండవసారి మరలా ఎన్నికల్లో పోటీ చేయరాదని నిశ్చయించుకున్న ఆయన, 1999లో పదవీ విరమణ చేశారు. జూలై 2001లో ఆయనకు ప్రోస్టేట్ క్యాన్సర్ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ కావడంతో, రేడియేషన్ వైద్యం చేశారు.తన పదవీ విరమణ తరువాత ఎయిడ్స్ వ్యాధి నివారణకు మండేలా విశేషంగా కృషి చేశారు. ఆ తరువాత జూన్ 2004లో తాను రాజకీయ జీవితం నుండి విరమించుకుని, అధికంగా కుటుంబంతో గడపాలని అనుకుంటున్నట్లు మండేలా ప్రకటించారు. అయితే ఆయన పూర్తిగా సమాజం నుంచి దూరం కాలేదుగానీ, 2003 తరువాత తన సాంఘిక కార్యక్రమాలను బాగా తగ్గించుకున్నారంతే..!కొంత కాలంగా తీవ్ర శ్వాసకోశ సంబంధ అస్వస్థతతో బాధపడుతూ 2013 డిసెంబర్ 5 న 20:50 (దక్షిణాఫ్రికా ప్రాంతీయ సమయం) కగంటలకు జోహెన్స్ బర్గ్ లో మరణించారు. వివిధ దేశాలనుండి సుమారుగా 90 మంది ప్రతినిధులు ఆయన అంత్యక్రియలకు హాజరు అయ్యారు.

# రైతుల ఆర్తనాదాలు ప్రభుత్వానికి పట్టడం లేదు

**మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు**

నందిగామ,పత్తి రైతులు ఆదుకోవాలని, పత్తి కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని మార్కెట్ యార్డ్ అధికారులకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు వినతిపత్రం అందించారు.ఈ నేపథ్యంలో పోలీసులు అయనను అడ్డుకున్నారు. పోలీసులపై అయన ఆగ్రహం వ్యక్తం చేసారు, జగన్ మోహన్ రావు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు పోలీసు ప్రభుత్వాన్ని నడుపుతున్నారు... న్యాయం చేయమని ప్రశ్నించిన వారిపై పోలీసులను ప్రయోగిస్తున్నారని అన్నారు.నందిగామ - కంచికచర్ల మార్కెట్ యార్డ్ లలో ఆర్భాటంగా సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి... గొప్పగా ప్రకటనలు చేసిన పాలకులు... తీరా రైతుల నుండి పత్తి కొనుగోలు చేయటానికి 100 రకాల ఆంక్షలు పెట్టి, అన్నదాతలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. కంచికచర్లలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటుచేసి ఇప్పటివరకు రైతుల నుండి కనీసం ఒక బ్యాగ్ కూడా కొన్న పరిస్థితి లేదు.. నందిగామలో దళారులతో కుమ్మక్కై రైతును గుల్ల చేస్తున్నారని అన్నారు.కపాస్ కిసాన్ యాప్ లో రైతులను నమోదు చేసుకోమని చెప్పి, నమోదు చేసుకున్న తర్వాత పత్తి తీసుకొని మార్కెట్ యార్డ్ కి వస్తే.. సీసీఐ నిబంధనలు చెప్పి పత్తిని కొనుగోలు చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారు. చివరికి రైతు దిక్కు లేక మద్దతు ధర కంటే తక్కువకు దళారులకు అమ్ముకొని, కన్నీళ్ళతో ఇంటికి వెళుతున్నాడు.. రైతుల నుంచి పత్తి కొనుగోలు చేయని సీసీఐ - అదే పత్తిని దళారుల నుంచి ఏ విధంగా కొనుగోలు చేస్తుందని ప్రశ్నించారు.కపాస్ కిసాన్ యాప్ లో నమోదుకు రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కోసారి యాప్ పనిచేయక - ఒక్కోసారి యాప్ లో నందిగామ కొనుగోలు కేంద్రాన్ని చూపించక - రకరకాల సమస్యలు పడుతున్నారు. పత్తికి ప్రభుత్వ మద్దతు ధర రూ.8000 ఉంటే... రైతు చివరికి రూ.5000 కే తెగనమ్ముకొని... కన్నీళ్లతో ఇంటికి వెళ్లాల్సిన దుస్థితి కూటమి పాలన నెలకొందని అన్నారు.

# కండలేరు డ్యాంకు భారీగా వరద

నెల్లూరు,కండలేను డ్యాంకు వరద భారీగా చేరింది. ఈ నేపథ్యంలో నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూచించారు. వరద పరిస్థితిపై ఎప్పటికప్పుడు తెలుగు గంగ అధికారులతో పాటు కలెక్టర్ హిమాన్షు శుక్లా, తహసీల్దార్లతో సోమిరెడ్డి చర్చించారు. గురువారం ఉదయం 6 గంటలకు 6 వేల క్యూసెక్కులుగా ఉన్న ఇన్ ఫ్లో 11 గంటలకు 28 వేల క్యూసెక్కులకు చేరింది. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు వరద మరింత పెరిగే అవకాశం వుంది. ప్రస్తుతం 59.5 టీఎంసీలుగా ఉన్న నీటినిల్వ...డ్యాంలో వేగంగా నీటిమట్టం పెరుగుతోంది. 61 టీఎంసీలకు చేరుకుంటే ఏ క్షణమైనా కండలేరు స్పిల్ వే గేట్లు ఎత్తే అవకాశం వుంది. పొదలకూరు మండలంలోని పర్వతాపురం, అంకుపల్లి ఎస్టీ కాలనీ, వెంకటాపురం, వావింటపర్తి గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు కూడా ప్రజలకు అందుబాటులో ఉండాలని. అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సోమిరెడ్డి అదేశించారు. కండలేరు నుంచి ప్రస్తుతం వదులుతున్న 1000 క్యూసెక్కుల ప్రవాహంతోనే ముంపునకు గురవుతున్న మనుబోలు మండలంలోని తూర్పు గ్రామాలు డ్యాం స్పిల్ వే నుంచి నీటిని విడుదల చేస్తే ఆ జలాలతో మనుబోలు మండలానికి ముంపు మరింత పెరిగే అవకాశం....బద్దెవోలు, పిడూరుపాళెం వెంకన్నపాళెం, కట్టువపల్లి, కొలనకుదురు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా అందుబాటులో ఉండాలని సోమిరెడ్డి ఆదేశించారు.

# నేడు సేక్రెడ్ కార్యాలయం నందు విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు

తుగ్గలి: మండల కేంద్రమైన తుగ్గలిలో గల సేక్రెడ్ కార్యాలయం సమావేశ భవనం నందు వెన్నెల దివ్యాంగుల మండల సమాఖ్య, మండల దాతల సహకారంతో నేడు విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు మండల సమాఖ్య సభ్యులు రామాంజనేయులు,ప్రసన్న రాణి,లక్ష్మణ్ నాయక్,గోవిందరాజులు,గీతమ్మ లు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజున తుగ్గలిలో గల సేక్రెడ్ కార్యాలయం నందు వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముందుగా జన సమీకరణ అనంతరం తుగ్గలిలోని గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీను నిర్వహిస్తామని,అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి పబ్లిక్ మీటింగ్ ను నిర్వహిస్తామని వారు తెలియజేశారు.చివరగా కార్యక్రమంలో వందన సమర్పణ అనంతరం భోజన విరామం ఉంటుందని సమాఖ్య సభ్యులు తెలియజేశారు.కావున ఈ కార్యక్రమానికి విభిన్న ప్రతిభావంతులందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# పోలీసుల బంపర్ ఆఫర్‌కు నో..




## బయటకొచ్చి మరో ఐ బొమ్మ పెడతానన్న రవి.

హైదరాబాద్, డిసెంబర్ 4, సినీ పైరసీ వెబ్‌సైట్ ఐ-బొమ్మ నిర్వాహకుడు ఇమంది రవిని పోలీసులు విచారించిన విషయం తెలిసిందే.. కస్టడీలోకి తీసుకున్న పోలీసులు.. రవి నుంచి కీలక సమాచారం సేకరించారు. ఐ బొమ్మ సినీ పైరసీని రవి ఒక్కడే చేశాడని నిర్ధారించుకున్న పోలీసులు..పైరసీ ద్వారా సంపాదించిన మొత్తంలో 30 కోట్లకు సంబంధించిన బ్యాంకు లావాదేవీ వివరాలను సేకరించారు. అంతేకాకుండా.. పైరసీ కేసు దర్యాప్తులో పోలీసులు మరింత లోతుగా వెళ్తున్నారు.. ఇంత పెద్ద వలయాన్ని నిర్వహించిన రవిపై పోలీసులు ఇప్పటివరకు రెండు విడతల్లో ఎనిమిది రోజులపాటు కస్టడీ తీసుకుని విచారణ జరిపిన విషయం తెలిసిందే. అయితే ఆ విచారణలో బయటకు వచ్చిన కొన్ని కీలక సమాచారాలతో కేసు కొత్త మలుపు తిరిగింది. అందుకే తాజాగా పోలీసులు మరోసారి నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. మొత్తం మూడు వేర్వేరు కేసుల్లో పీటీ వారెంట్ మీద ఇప్పటికే రవిని కోర్టు ఎదుట హాజరుపరచిన సైబర్ క్రైమ్ అధికారులు.. ఇప్పుడు ఈ మూడు కేసులన్నింటికీ ఐదు రోజులపాటు కస్టడీ ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశారు.ఈ కేసుల్లో ఉన్న డిజిటల్ సాక్ష్యాలు, లావాదేవీల రూట్లు, రవి ఇచ్చిన సమాధానాల్లోని లూప్‌హోల్స్ దృష్ట్యా మరింత లోతైన దర్యాప్తు అవసరమని పోలీసులు కోర్టులో వాదించనున్నట్టు తెలిసింది. రవిపై ఇప్పటికే రెండుసార్లు విచారణ జరిగినప్పటికీ, అతను చెప్పిన కొన్ని విషయాలు తాజాగా బయటపడిన వివరాలతో అసలు సరిపోవడం లేదని అధికారులు భావిస్తున్నారు. పైరసీ నెట్‌వర్క్‌ను ఏ విధంగా నడిపాడు? ఎంతమంది మధ్యవర్తుల ద్వారా డబ్బులు చలామణి అయ్యాయి? వేరే దేశాల్లో ఉన్న సర్వర్లతో సంబంధం ఉందా? ఈ విషయాలన్నింటికి పూర్తి క్లారిటీ రావాలంటే మరోసారి కస్టడీ తప్పదని పోలీసులు అంటున్నారు. సైబర్ క్రైమ్ అధికారులు విచారణలో ఒక ఇన్‌ట్రెస్టింగ్ ప్రశ్న వేసినట్టు సమాచారం.. "సైబర్ క్రైమ్ విభాగంలో మంచి శాలరీతో ఉద్యోగం చేస్తావా?" అని పోలీసులు రవిని అడిగారు.. దీనికి రవి ఒప్పుకోలేదు. అతను జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత కరేబీయన్ దీవుల్లో రెస్టారెంట్ పెట్టాలని ప్లాన్ చేస్తున్నట్టు చెప్పినట్లు తెలుస్తోంది.. ఇకపై నేరాలకు, పైరసీకీ దూరంగా సక్రమ మార్గంలో జీవించాలని అనుకుంటున్నట్టు తెలిపాడని పేర్కొంటున్నారు.. రెస్టారెంట్ కు ఏం పేరు పెడతావని.. ప్రశ్నించగా.. ఐబొమ్మ పేరు పెడతానని సమాధానం ఇచ్చినట్లు పేర్కొంటున్నారు. "తప్పు చేశానని ఒప్పుకున్నాను.. ఇకపై ఎన్నడూ పైరసీ చేయను" అని రవి కొంత సాఫ్ట్ మోడ్‌లో సమాధానమిచ్చినట్టు సమాచారం..రవిని వివిధ కోణాల్లో పరీక్షించేందుకు మూడోసారి కస్టడీ అవసరం అని పోలీసులు భావించారు పైరసీ నెట్‌వర్క్‌లో ఇంకా బయటకు రాని వ్యక్తులు ఉన్నారు. రవి ఇచ్చిన డేటాను క్రాస్ చెక్ చేయడానికి మరోసారి అతని విచారణ అవసరమని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా అనుమానాస్పద ట్రాన్సాక్షన్లు, అంతర్జాతీయ లింకులు, ఎఖఔ నెట్‌వర్క్‌లో సాగిన కమ్యూనికేషన్ .. ఇవన్నీ రవిని ఎదిరించి అడగాల్సిన ప్రశ్నలే అని తెలుస్తోంది.మరోవైపు రవి తరఫు న్యాయవాదులు పూర్తిగా వేరే కోణంలో వాదిస్తున్నారు. ఇప్పటికే రెండు సార్లు విచారణ జరిగిందని, అప్పటికే పోలీసులు తమకు కావలసిన సమాచారాన్ని తీసుకున్నారని, ఇక మళ్లీ కస్టడీ అవసరం లేదని వాదిస్తున్నారు. రవికి నిర్దోషిత్వ అవకాశాలు ఉన్నాయని, మరింతగా కస్టడీ ఇవ్వడం చట్టవిరుద్ధమని వాదన సిద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రవి బెయిల్ పిటిషన్‌పై నాంపల్లి కోర్టు కాసేపట్లో తీర్పు చెప్పబోతోంది. బెయిల్ రాకపోతే పోలీసులు కోరిన మూడో విడత కస్టడీకి మార్గం సుగమం అవుతుంది. బెయిల్ మంజూరు అయితే పరిస్థితి పూర్తిగా మారిపోతుందని పేర్కొంటున్నారు.

## కోకాపేటలో రికార్డుల మోతే..

హైదరాబాద్, డిసెంబర్ 4, కోకాపేట నియోపొలిస్‌లోని ప్రీమియం భూములకు మూడో విడత ఈ-వేలం ప్రక్రియ ముగిసింది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ నిర్వహించిన ఈ వేలంలో రెండు ప్లాట్లకు ఎకరానికి రూ.118 నుంచి 131 కోట్ల వరకు ధర పలికింది. మొత్తం 8.04 ఎకరాలకు రూ.1,000 కోట్ల మేర ఆదాయం సమకూరింది. మొత్తం మూడు విడతల్లో ఆరు ప్లాట్లలోని 27 ఎకరాలకు రూ.3,708 కోట్లు లభించింది. నాలుగో విడత శుక్రవారం వేలం జరగనుంది. మొత్తంగా ఐదు వేలకోట్లను ప్రభుత్వం ఆశిస్తోంది. కోకాపేటలో హెచ్ఎండీఏ మొత్తం 44 ఎకరాల భూమిని నాలుగు విడతల్లో వేలం వేస్తోంది. మొత్తం ఆరు ప్లాట్లు 27 ఎకరాలు వేలం అయ్యాయి. మొత్తం ఆదాయం రూ.3,708 కోట్లు వచ్చింది. ఇది హైదరాబాద్ చుట్టూ భూమి అభివృద్ధి, రోడ్లు, పార్కులు వంటి ప్రాజెక్టులను చేపడతారు. కోకాపేట నియోపొలిస్ లేఅవుట్‌లో హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ భూముల వేలాలు భారీగా నిధులు కురిపిస్తున్నాయి. 2021 జూన్‌లో మొదటి విడతలో 8 ప్లాట్లు సుమారు 50 ఎకరాలు కు రూ.2,000 కోట్లు, 2023 ఆగస్టులో రెండో విడతలో 7 ప్లాట్లు 45.33 ఎకరాలు కు రూ.3,300 కోట్లు సమకూరాయి. మొత్తం 95 ఎకరాలకు ఎకరానికి రూ.40 నుంచి 100.75 కోట్ల వరకు ధరలు పలికి, హెచ్ఎండీఏకు రూ.5,300 కోట్లు ఆదాయం వచ్చింది. హెచ్ఎండీఏ 2021 జూన్ 10న మొదటి విడత ఈ-వేలాన్ని ఓుౌఅ పోర్టల్ ద్వారా నిర్వహించింది. కోకాపేట్‌లోని నియోపొలిస్ లేఅవుట్‌లో 8 ప్లాట్లు వేలం శారు. అప్పట్లో అప్‌సెట్ ప్రైస్ ఎకరానికి రూ.25 కోట్లు పెట్టారు. బిడ్ రేంజ్ ఎకరానికి రూ.31.2 నుంచి 60.2 కోట్ల వరకు పలికింది. గరిష్ఠ బిడ్ రూ.60 కోట్లు ఒక ఎకరం ప్లాట్‌కు పెట్టి కొనుగోలు చేశారు. ఐదేళ్లోలనే ఈ రేటు రూ. 131 కోట్లకు చేరుకుంది. ప్రెస్టీజ్ గ్రూప్ వంటి ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలు పాల్గొన్నాయి. ఈ వేలం హైదరాబాద్‌ను దేశంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ హాట్‌స్పాట్‌గా మారింది. 2023 ఆగస్టు 3న రెండో విడత వేలం జరిగింది. 7 ప్లాట్లు 3.6 నుంచి 9.71 ఎకరాల వరకు ఉన్నాయి. అప్‌సెట్ ప్రై ధర ఎకరానికి రూ.35 కోట్లు కానీ ఎకరానికి రూ.67.25 నుంచి 100.75 కోట్ల వరకు కొనుగోలుచేశారు. గరిష్ఠ బిడ్ రూ.100.75 కోట్లు రాజపుష్ప ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ ? 3.6 ఎకరాల ప్లాట్‌కు దక్కించుకుంది.

## వివాదంలో పొంగులేటి కుమారుడు

హైదరాబాద్, డిసెంబర్ 4, తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుమారుడు హర్షా రెడ్డి మీద వట్టినగులపల్లిలో భూమి ఆక్రమణ దౌర్జన్యంలో హత్యాయత్న కేసు నమోదు అయినా ఎఫ్ఐఆర్ మార్చేశారని భారత రాష్ట్ర సమితి నేతలు సంచలన ఆరోపణలు చేస్తున్నారు. అర్థరాత్రి సమయంలో మంత్రి కుమారుడు 70 మంది బౌన్సర్లు బృందంతో మూడు ఎకరాల భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించారు. అక్కడ ఉన్న వారిపై దాడి చేసి, హద్దుల గోడలు కూల్చి వేశారు. పశువుల షెడ్‌ను ధ్వంసం చేశారు. పొంగులేటి కుటుంబానికి చెందిన కంపెనీ వట్టి నాగులపల్లిలో ఓ ప్రాజెక్ట్ చేపట్టింది. ఆ ప్రాజెక్టు పక్కనే ఈ భూమి ఉన్నట్లుగా తెలుస్తోంది. దాడి చేసినవారు మాఫియా గ్యాంగ్‌లా ప్రవర్తించి, భూమి హద్దుల గోడలు కూల్చి, ఆవుల షెడ్‌ను ధ్వంసం చేశారని ప్రత్యక్ష సాక్షులు పోలీసులుకు చెప్పినట్లుగా తెలుస్తోంది. సెక్యూరిటీ గార్డులపై దాడి చేసి, వారిని తీవ్రంగా గాయపరిచారు. భయభ్రాంతులైన భూమి యజమానులు సైబరాబాద్ పోలీస్ అధికారికి ఫిర్యాదు చేశారని ఓ యువ పోలీస్ అధికారి ఒత్తిళ్లకు తలొగ్గకుండా కేసు పెట్టారని బీఆర్ఎస్ నేతలంటున్నారు. అధికారి 120 మంది పోలీసులతో స్థలానికి చేరుకుని, బౌన్సర్ల బృందాన్ని రెడ్‌హ్యాండెడ్‌గా అరెస్ట్ చేశారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. మంత్రి కుమారుడు , కుటుంబ సభ్యులు ఘటన సమయంలో అక్కడే ఉన్నారని, వారిని కూడా అరెస్ట్ చేసేందుకు పోలీసులు సిద్ధమయ్యారని బీఆర్ఎస్ వర్గాలు తెలిపారు. అయితే వెంటనే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన పలుకుబడితో ఆ అధికారిని బదిలీ చేయించారని చెబుతున్నారు. చివరికి, హైదరాబాద్ పోలీసులు రెండు వైపులా కేసులు నమోదు చేశారు, కానీ ప్రధాన ఆరోపణలు అయిన హత్యాయత్నం, భూమి ఆక్రమణ పేర్కొనకుండా చిన్న కేసులుగా మార్చారని అంటున్నారు. ఈ ఆరోపణలపై పొంగులేటి శ్రీనివాసరెడ్డి వైపు నుంచి ఇంకా ఎలాంటి స్పందన రాలేదు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుమారుడిపై గతంలోనూ ఈడీ కేసులు ఉన్నాయి. అత్యంత ఖరీదైన వాచ్‌లను ఆయన స్మగ్లింగ్ ద్వారా తెప్పించుకున్నారని చెన్నైలోని కస్టమ్స్ శాఖ అధికారులుకేసులు పెట్టారు. ఈడీ కూడా కేసులు నమోదు చేసింది. పలుమార్లు విచారణకు రావాలని నోటీసులు జారీ చేసింది. అయితే ఆయన హాజరయ్యారో లేదో మాత్రం స్పష్టత లేదు.

## దావోస్ బిజినెస్ ఫోరమ్ స్థాయిలో ఏర్పాట్లు

హైదరాబాద్, డిసెంబర్ 4, వరల్డ్ ఫేమస్ స్పోర్ట్స్ స్టార్ మెస్సీ హైదరాబాద్ రాబోతున్నారు. ఆయనతో కలిసి ఫుట్‌బాల్ అడబోతున్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. ఆ క్రీడా వేదికపై కూడా తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను ప్రమోట్ చెయ్యబోతున్నారు. సో, గ్లోబల్ సమిట్ కోసం గ్లోబును చుట్టెయ్యాలన్నంత కమిట్‌మెంట్‌తో నడుస్తోంది రేవంత్ సర్కార్. అందుకే, దావోస్ బిజినెస్ ఫోరమ్‌కి ఏమాత్రం తీసిపోని రీతిలో వరల్డ్ క్లాస్ ఇంటర్నేషనల్ ఈవెంట్ రేంజ్‌లో ఘనంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి.500 కంపెనీల నుంచి వెయ్యి మందికి పైగా గ్లోబల్ డెలిగేట్లు కొలువుదీరే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్.. ఇదొక్కటే ప్రస్తుతానికి రేవంత్ సర్కార్ ముందున్న మేజర్ టార్గెట్. ముచ్చర్లలోని భారత్ ఫ్యూచర్ సిటీలో మరో నాలుగైదు రోజుల్లో మొదలయ్యే గ్లోబల్ సమ్మిట్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది తెలంగాణ ప్రభుత్వం. తెలంగాణ అంటే భవిష్యత్ భారతానికి గర్వకారణం అనేది గ్లోబల్ సమిట్ మెయిన్ థీమ్.కేంద్రం నుంచే కాదు, పొరుగు రాష్ట్రాల నుంచి కూడా గ్లోబల్ సమిట్‌కు సహకారం ఆశిస్తోంది తెలంగాణ సర్కార్. డిసెంబర్ 4వ తేదీన మంత్రులు స్వయంగా వెళ్లి, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నారు. జమ్మూ కాశ్మీర్, గుజరాత్‌కి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పంజాబ్-హర్యానాకు దామోదర్ రాజనర్సింహ, కర్ణాటక-తమిళనాడుకు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉత్తర ప్రదేశ్‌కు పొంగులేటి, రాజస్థాన్‌కు పొన్నం ప్రభాకర్, చత్తీస్‌గడ్‌కు కొండా సురేఖ, పశ్చిమ బెంగాల్‌కి సీతక్క, మధ్యప్రదేశ్‌కి తుమ్మల నాగేశ్వరరావు, అస్సామ్‌కి జూపల్లి కృష్ణారావు, బీహార్‌కి వివేక్ వెంకటస్వామి, ఒడిషాకి వాకిటి శ్రీహరి, హిమాచల్ ప్రదేశ్‌కి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, మహారాష్ట్రకు మొహమ్మద్ అజారుద్దీన్.. వెళ్లి ఆహ్వానపత్రాలు అందజేస్తారు. ఢిల్లీ ముఖ్యమంత్రికి, కేంద్ర మంత్రులకు, గవర్నర్లకు తెలంగాణ ఎంపీలు ఆహ్వానం అందిస్తారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును కలవడానికి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెళతారు.ఇప్పటికే అనేక మంది పారిశ్రామిక వేత్తలకు ఆహ్వానం వెళ్లింది. కేంద్ర ప్రభుత్వ పెద్దల్ని పిలవడానికి స్వయానా ముఖ్యమంత్రి రేవంతే ఢిల్లీలో మకాం వేశారు. ఇలా, వీలైనంత ఎక్కువమంది పొలిటికల్ ఐకాన్స్‌ని, కార్పొరేట్ దిగ్గజాల్ని రప్పించి సమ్మిట్‌ని సూపర్‌సక్సెస్ చేయాలన్నది టీ-సర్కార్ ఆలోచన. 2034 నాటికి వన్ ట్రిలియన్, 2047 నాటికి త్రీ ట్రిలియన్ ఎకానమీ లక్ష్యాన్ని సాధించడానికి ఈ విజన్ డాక్యుమెంట్‌ని రోడ్ మ్యాప్‌గా భావిస్తోంది రేవంత్ ప్రభుత్వం.ఫోర్త్‌సిటీలో గ్లోబల్ సమిట్ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి శ్రీధర్‌బాబు, మూడు షిఫ్టుల్లో పనిచేసి వేగంగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దేశ, విదేశాలనుంచి వచ్చే ప్రతినిధులకు తెలంగాణ సంస్కృతిని, కళా, వారసత్వ సంపదను పరిచయం చేసేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. 5వ తేదీ సీఎం రేవంత్‌రెడ్డి సమ్మిట్ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు.

## వర్కింగ్ ప్రెసిడెంట్ చేస్తే పదవి ఖాయం

హైదరాబాద్, డిసెంబర్ 4,)డీసీసీల నియామకం అయిపోయింది. పార్టీ పదవులు ఒక్కొక్కటిగా భర్తీ అయిపోతున్నాయ్. ఇక పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టులు మాత్రమే మిగిలాయి. హెవీ కాంపిటీషన్ ఉండటంతో..వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకాన్ని ఇన్నాళ్లు హోల్డ్ లో పెట్టారు. ఆల్ ఆఫ్ సడెన్ గా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన హింట్ తో రేసు మొదలైందట. వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టు కోసం లాబీయింగ్ స్టార్ట్ చేశారట లీడర్లు. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రేసులో ఉన్నదెవరు? ఛాన్స్ దక్కె నేతలెవరు?తెలంగాణ కాంగ్రెస్ లో మరోసారి పదవుల పందేరం మొదలైంది. వరుసగా ఒక్కొక్కటిగా పార్టీ పదవులను భర్తీ చేస్తూ వస్తోంది ఏఐసీసీ. ఈ మధ్య కాలంలో వైస్ ప్రెసిడెంట్లు, పొలిటికల్ అఫైర్స్ కమిటీ, పొలిటికల్ అడ్వైజరీ కమిటీ, జనరల్ సెక్రటరీలు..లేటెస్ట్ గా డీసీసీ డీసీసీ ప్రెసిడెంట్లను నియమించారు. ఇక ఫైనల్ గా మిగిలింది ఒక్క వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టులు మాత్రమే. ఈ కీలకమైన పదవుల కోసం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర పోటీ ఉంది. కీలకమైన నేతల మధ్య ఏకాభిప్రాయం రాకపోవడంతో ఇన్నాళ్లు హోల్డ్ లో పెట్టారు. అయితే గాంధీభవన్ లో జరిగిన పార్టీ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ లో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక కామెంట్స్ చేశారు. త్వరలో వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టులను కూడా భర్తీ చేస్తామని చెప్పారు. దీంతో వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ కోసం నేతలు మరోసారి లాబీయింగ్ స్టార్ట్ చేశారట.కాంగ్రెస్ పార్టీలో పీసీసీ తర్వాత వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టు అత్యంత కీలకమైనది. ఈ పోస్టులో గతంలో పని చేసిన వారందరూ ఇప్పుడు కీలకమైన పోస్టులో ఉన్నారు. ప్రస్తుతం సీఎంగా ఉన్న రేవంత్ రెడ్డి కూడా కాంగ్రెస్ లోకి రాగానే వర్కింగ్ ప్రెసిడెంట్ గా పని చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ కూడా వర్కింగ్ ప్రెసిడెంట్ గా చేసిన వారే. ప్రస్తుతం పీసీసీ చీఫ్ గా ఉన్న మహేష్ కుమార్ గౌడ్ కూడా లాస్ట్ టర్మ్ లో వర్కింగ్ ప్రెసిడెంట్ గా చేశారు. ఇలా వర్కింగ్ ప్రెసిడెంట్ గా కీలకమైన నేతలే పని చేయడంతో ఇప్పుడు ఈ పోస్ట్ కు ఫుల్ డిమాండ్ ఏర్పడింది. ఈ సారి వర్కింగ్ ప్రెసిడెంట్లను సామాజిక వర్గాల వారీగా కీలకమైన వ్యక్తులకు ఛాన్స్ ఇవ్వాలని పార్టీ ఆలోచన చేస్తోంది.వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టు కోసం సామాజికవర్గాల వారీగా ఈసారి ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల నుంచి ఒక్కొక్కరికి అవకాశం ఇవ్వాలని పార్టీ ఆలోచన చేస్తోందట. ఒక్కో సామాజిక వర్గం నుంచి ఒక్కరికి ఛాన్స్ ఉండటంతో..పోటీలో మాత్రం చాలా మంది క్యూలో ఉన్నారట. రెడ్డి సామాజికవర్గం నుంచి పలువురు కీలక నేతలు పోటీ పడుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితులు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, రోహిన్ రెడ్డితో పాటు వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కూడా రేసులో ఉన్నారట.నాయిని రాజేందర్ రెడ్డికి వైస్ ప్రెసిడెంట్ గా అవకాశం ఇచ్చినా..ఆయన ఆ పోస్టును తీసుకునేందుకు ససేమిరా అంటున్నారు. ఇక ఎంపీ చామల అయితే వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ కోసం గట్టి ప్రయత్నాలే చేస్తున్నారు. ఫైనల్ గా రోహిన్ రెడ్డికి అవకాశం ఇస్తారని కాంగ్రెస్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇక బీసీ సామాజికవర్గం నుంచి టీఎస్ఎండీసీ కార్పొరేషన్ ఛైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ కోసం ప్రయత్నిస్తున్నారట.ఎస్సీ సామాజికవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ లాబీయింగ్ చేస్తున్నారట. ఎస్టీ సామాజికవర్గం నుంచి ఎంపీ బలరాం నాయక్ రేసులో ఉన్నారని అంటున్నారు. ఎంపీ బలరాం నాయక్ పీసీసీ చీఫ్ పోస్ట్ కోసం ప్రయత్నాలు చేసినా..వర్క్ ఔట్ కాలేదని..దాంతో వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ ఇవ్వాలని పట్టుబడుతున్నారట. ఇక ఫైనల్ గా మైనారిటీ కోటాలో ఫిరోజ్ ఖాన్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ఖమ్మం మాజీ డీసీసీ అధ్యక్షుడు జావిద్ రేసులో ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. ఈ కీలకమైన పోస్టు ఎవరెవరికి దక్కుతుందనేది చూడాలి.

## చంపేస్తున్న చలి...



అదిలాబాద్, డిసెంబర్ 4, చలి తీవ్రత అధికం కావడంతో దేశంలోని అనేక ప్రాంతాల ప్రజలు వణికిపోతున్నారు. దేశంలోని పలు ప్రాంతాల్లో చలి తీవ్రత ఊహించిన దాని కంటే అధికంగా ఉందని వాతావరణ శాఖ అధికారులు చెప్పారు.తెలంగాణ, ఉత్తర కర్ణాటకతో పాటు మధ్య, వాయవ్య, పశ్చిమ, తూర్పు భారతంలోని పలు ప్రాంతాల్లో రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరగనుంది. ఈ నెల నుంచి ఫిబ్రవరి వరకు ఉష్ణోగ్రతలు ఎలా ఉంటాయన్న వివరాలపై భారత వాతావరణ శాఖ ఐఎండీ ఓ రిపోర్టు రిలీజ్ చేసింది. ఆయా ప్రాంతాల్లో పగలతో పాటు రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా రికార్డు అవుతాయని చెప్పింది. ఆంధ్రప్రదేశ్‌లో పగటితో పాటు రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం లేదా అంత కంటే అధికంగా రికార్డు అవుతాయని పేర్కొంది. ఈ నెల దక్షిణాదిన సాధారణం లేదా అంతకంటే అధికంగా వర్షపాతం రికార్డు అవుతుందని చెప్పింది.ఉత్తర కోస్తాలో సాధారణం కంటే అధికంగా, ఏపీలోని మిగతా ప్రాంతాల్లో సాధారణ వర్షపాతం రికార్డు అవుతుందని తెలిపింది. ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురవడంతో ఇప్పటికే వాతావరణం చల్లబడింది. దానితో పాటు లా నినా ప్రభావంతో చలి గాలులు పెరుగుతాయని ఐఎండీ చెప్పింది. చలి పెరగడంతో వృద్ధులు, చిన్నారులతో పాటు గుడిసెల్లో నివసించే సంచార జాతుల వారు సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపింది.

## టెక్ కంపెనీల లే ఆఫ్స్ కారణం ఏఐ కాదు..! కీలక వ్యాఖ్యలు చేసిన ఐబీఎం సీఈవో అరవింద్ కృష్ణ..!




న్యూఢిల్లీ: ఇటీవల కాలంలో టెక్ రంగంలో లేఆఫ్‌లో విపరీతంగా పెరిగిపోయాయి. పలు కంపెనీ పెద్ద ఎత్తున ఉద్యోగులను ఇంటికి పంపుతున్నాయి. ఈ క్రమంలో తొలగింపులపై ఐబీఎం సీఈవో అరవింద్ కృష్ణ కీలక ప్రకటన చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న లే ఆఫ్స్‌కు ప్రధాన కారణం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాదని.. కొవిడ్ సమయంలో వేగంగా నియామకాలు జరగడమేనన్నారు. 'ది వెర్జ్'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కరోనా సమయంలో చాలా కంపెనీలు సిబ్బందిని 30 నుంచి 100శాతం వరకు పెంచుకున్నాయని.. దాని ప్రభావం ఇప్పుడిప్పుడు కనిపిస్తుందన్నారు. ఒక పరిశ్రమ ఎక్కువగా పెరిగితే.. అది చివరికి సంతులనం పొందేందుకు తగ్గించుకోవాల్సి వస్తుందన్నారు.ఇది సహజమైన దిద్దుబాటు ప్రక్రియ అన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో 2025 నాలుగో త్రైమాసికంలో కంపెనీ 2700 మంది ఉద్యోగులను తగ్గిస్తామని ఐబీఎం ప్రకటించింది. ఈ ప్రక్రియ సాధారణ వ్యాపార సర్దుబాట్లలో భాగమని కంపెనీ తెలిపింది. ఉపాధిపై ఏఐ దీర్ఘకాలిక ప్రభావంపై సైతం అరవింద్ కృష్ణ స్పందించారు. రాబోయే కొన్ని సంవత్సరాల్లో పదిశాతం మంది తమ ఉద్యోగాలను కోల్పోతారని.. కానీ, కొత్త అవకాశాలను సైతం సృష్టిస్తుందని చెప్పారు. ఉత్పాదకత పెరుగుతున్న సమయంలో కంపెనీలు ఉద్యోగులను నియమించుకుంటాయన్నారు.ప్రాథమిక స్థాయి పనులన్నీ ఏఐ చేపడుతుందని.. కానీ వ్యూహాత్మక, సృజనాత్మక పనులు మానవులతో నిర్వహించబడుతాయన్నారు. ఏఐ కేవలం ఖర్చును తగ్గించే సాధనంగా పరిగణించి.. ఎంట్రీ లెవల్ నియామకాలను తగ్గిస్తున్న కంపెనీలపై ఆయన విమర్శలు గుప్పించారు. ఏఐని కేవలం ఖర్చు తగ్గింపు సాధనంగా భావిస్తున్నారని.. ఏఐతో కొత్త యువ ఉద్యోగి పదేళ్ల సీనియర్ చేసే పనిని చేయగలడని.. ఎంట్రీ లెవల్ ఉద్యోగులు లేకపోతే రేపు కొత్త టెక్నాలజీని ఎవరు సృష్టిస్తారంటూ ఆయన ప్రశ్నించారు. ఐబీఎం క్యాంపస్ నియామకాలను పెంచుతుందని.. గత నెలలో వచ్చే ఏడాది కాలేజీ విద్యార్థుల నియామకాలను మరింత పెంచుతుందని ఆయన ప్రకటించారు. ఇతర కంపెనీలు నియామకాలను వాయిదా వేస్తున్నప్పటికీ, తాము దానికి విరుద్ధంగా అడుగులు వేస్తామన్నారు. రాబోయే ఏడాదిలో గత సంవత్సరాల కంటే ఎక్కువ మంది కొత్త గ్రాడ్యుయేట్స్‌ను నియమించుకుంటామని చెప్పుకొచ్చారు.

## టీసీయూఆర్‌గా గ్రేటర్ హైదరాబాద్

హైదరాబాద్, డిసెంబర్ 4, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) అనే పేరు ఇక చరిత్రలో కలిసిపోయే అవకాశాలు ఉన్నాయి. ఆరు జోన్లు, 30 సర్కిళ్లతో ఉన్న జీహెచ్ఎంసీ త్వరలోనే తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (టీసీయూఆర్)గా మారనున్నట్లు తెలుస్తోంది.దీనిపై సమగ్ర ప్రణాళిక త్వరలో వెలుపడే అవకాశముంది. అలాగే, టీసీయూఆర్ పరిధిలోని ప్రాంతాన్ని మూడు విభాగాలు విభజించే ప్రతిపాదన ఉంది. అధికారిక ప్రకటన త్వరలోనే వచ్చే అవకాశం ఉంది. (ఉఊఓఅ)ఢిల్లీలో ఇలాగే ఎన్సీఆర్ (నేషనల్ కేపిటల్ రీజియన్) ఉన్న విషయం తెలిసిందే. ఆ తరహాలోనే హైదరాబాద్‌లో టీసీయూఆర్ అధికారికంగా మారనుంది. జీహెచ్ఎంసీలో 27 మునిసిపల్ బాడీలను విలీనం చేసి, జీహెచ్ఎంసీ పరిధిని విస్తరించే క్రమంలో అతి పెద్ద మహానగరంగా మారనుంది హైదరాబాద్.తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా పేరు మార్పునకు మార్గం సుగమం చేసింది. ప్రభుత్వం మూడు ఆర్డినెన్సులను జారీ చేసి, అనంతరం అసెంబ్లీ సమావేశాల్లో మునిసిపల్ చట్టంలో మార్పులు చేయనున్నట్లు సమాచారం. టీసీయూఆర్ హైదరాబాద్‌కు చట్టబద్ధత కల్పిస్తారు. దీంతో అధికారికంగా విలీన ప్రక్రియ పూర్తికానుంది.

## గంజాయి రవాణా కేసులో వ్యక్తికి 20 ఏండ్ల జైలు, రూ.లక్ష జరిమానా



ఖమ్మం రూరల్, డిసెంబర్ 04 : గంజాయి రవాణా కేసులో దోషిగా తేలిన వ్యక్తికి 20 ఏండ్ల జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా విధిస్తూ ఖమ్మం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె.ఉమాదేవి గురువారం తీర్పు వెలువరించారు. కేసు వివరాలు.. 19 జనవరి, 2024న ఖమ్మం పట్టణంలోని వరంగల్ క్రాస్ రోడ్డులో గల ఆటో స్టాండ్ వద్ద అప్పటి ఎక్సైజ్ డీటీఎఫ్, ఖమ్మం సీఐ ఆర్.విజేందర్, ఎస్ఐ ఎల్.అచ్చారావు, ఇతర పోలీస్ సిబ్బంది తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో అటుగా వచ్చిన రాజస్థాన్‌కు చెందిన భాగ్ చంద్ బైర్వా(31), పింట్ కుమార్ రేగర్(24) ను ఆపి తనిఖీ చేయగా వారి వద్ద 22.150 కేజీల ఎండు గంజాయి లభించింది. గంజాయిని స్వాధీనం చేసుకుని బైర్వాను ఏ1గా, రేగర్‌ను ఏ2గా పేర్కొంటూ ఇరువురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపారు. కేసు దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో చార్జ్‌షీటు దాఖలు చేయగా విచారణ అనంతరం సదరు వ్యక్తులను న్యాయస్థానం దోషులుగా ప్రకటించింది. దీంతో కోర్టు ఏ1గా ఉన్న బైర్వాకు 20 ఏండ్ల జైలు, రూ.లక్ష జరిమానా విధించింది. ఏ2 రేగర్ పరారీలో ఉండగా నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది.ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శరత్ కుమార్ రెడ్డి వాదనలు వినిపించగా, కోర్టు కానిస్టేబుల్ బోయిన వెంకటేశ్వర్లు, హోంగార్డు ఎండీ ఆయుబ్ సహకరించారు. ఈ సందర్భంగా కేసు విచారణలో పాల్గొన్న అధికారులు, కోర్టు కానిస్టేబుళ్లను ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి.జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జి.గణేశ్, ఖమ్మం జిల్లా ఎక్సైజ్ అధికారి జి.నాగేందర్ రెడ్డి ,అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వేణుగోపాల్ రెడ్డి, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఖమ్మం-2 ఇన్‌స్పెక్టర్ బి.చంద్ర మోహన్ అభినందించారు.

## టాలెంట్ టెస్ట్ పరీక్షల్లో ఎస్పీఆర్ విద్యార్థుల ప్రతిభ



నకిరేకల్, డిసెంబర్ 04 : మన సంస్కృతి నెట్‌వర్క్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ పరీక్షలో తెలుగు విభాగంలో ఎస్పీఆర్ పాఠశాల ఆరో తరగతికి చెందిన బి. రిషికేష్ నల్లగొండ జిల్లా ప్రథమ స్థానంలో నిలిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ బి.కన్నయ్య గౌడ్ తెలిపారు. హిందీ విభాగంలో 9వ తరగతికి చెందిన ఆర్.సమన్విత జిల్లా ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. విజేతలకు ఈ నెల 14న తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో పురస్కారాల ప్రధానోత్సవం జరగనుందన్నారు. వీరికి నగదు బహుమతులు, జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు పరీక్షా సంచాలకులు డాక్టర్ అనిల్ కుమార్ ద్వివేది తెలిపారు. తెలుగు, హిందీ విభాగంలో మరో 40 మంది ప్రశంసా పత్రాలు పొందినట్లు వెల్లడించారు. జిల్లా స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను గురువారం పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి, పాఠశాల విజనరీ శ్రీపతి రెడ్డి, పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ సుందరి శివరామకృష్ణ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందించారు.

## గుడుంబా స్థావరాలపై దేవాపూర్ పోలీసుల దాడులు

కాసిపేట, డిసెంబర్ 4 : మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని లంబాడి తండా(డీ) గ్రామ పంచాయతీలో గుడుంబా స్థావరాలపై గురువారం దేవాపూర్ పోలీసులు దాడులు చేశారు. దేవాపూర్ ఎస్ఐ గంగారాం, తన సిబ్బందితో కలిసి లంబాడితాండ(డీ)లో గుడుంబా నిలువ చేసిన స్థావరాలను గుర్తించి గుడుంబాను ధ్వంసం చేశారు.ఈ సందర్భంగా దేవాపూర్ ఎస్ఐ గంగారాం మాట్లాడుతూ గుడుంబా తయారు చేసినా, అమ్మకాలు చేసిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నాటు సారా తాగి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవాపూర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఢిల్లీలో హై అలర్ట్.. భారీగా పోలీసులు మోహరింపు

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ హై అలర్ట్‌లో ఉంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటనకు వస్తున్న విషయం తెలిసిందే. ఇవాళ సాయంత్రం ఆయన ఢిల్లీలో ల్యాండ్ కానున్నారు. ఈ నేపథ్యంలో నగరంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఢిల్లీ పోలీసులు, కేంద్ర సంస్థలు, పుతిన్ వ్యక్తిగత సిబ్బంది తో బహుళ అంచెల భద్రతను ఏర్పాటు చేశారు.పుతిన్ పర్యటన నేపథ్యంలో రెండు రోజుల పాటూ ఢిల్లీలో కట్టుదిట్టమైన భద్రత కొనసాగనుంది. రాజధాని చుట్టూ భద్రతా వలయం ఏర్పాటు చేశారు. పుతిన్ పర్యటనను దృష్టిలో ఉంచుకుని నగరమంతా హై-అలర్ట్‌లో ఉంచారు. స్పెషల్ వెపన్స్ అండ్ టాక్టిక్స్ (స్వాట్) బృందాలు, ఉగ్రవాద నిరోధక విభాగాలు, స్నిపర్‌లు, త్వరిత-ప్రతిచర్య బృందాలతో కూడిన బహుళ స్థాయి భద్రతా గ్రిడ్ ఏర్పాటు చేశారు. దాదాపు 5,000 మందికిపైగా పోలీసు సిబ్బందిని నగరంలో మోహరించారు.పుతిన్ రాక మొదలుకొని వెళ్లే వరకూ ఆయన కదలికలన్నింటినీ బహుళ భద్రతా ఏజెన్సీలు ట్రాక్ చేయనున్నాయి. యాంటీ-డ్రోన్ వ్యవస్థలు అమలులో ఉండగా, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఎప్పటికప్పుడు సలహాలు జారీ చేయనున్నట్లు సీనియర్ అధికారులు తెలిపారు. ఉగ్రవాద నిరోధక విభాగాలు, స్నిపర్లు సున్నితమైన ప్రాంతాల్లో మోహరించాయి. కీలక ప్రాంతాలు, వీవీఐపీలు తిరిగే రూట్స్‌లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.రెండు రోజుల పర్యటన నిమిత్తం రష్యా అధ్యక్షుడు పుతిన్ గురువారం భారత్‌కు చేరుకోనున్నారు. పర్యటన సందర్భంగా వాణిజ్య, ఆరోగ్య, వ్యవసాయ, మీడియా, సాంస్కృతిక మార్పిడి వంటి రంగాలలో ఉభయ దేశాల మధ్య ఒప్పందాలపై సంతకాలు జరిగే అవకాశం ఉంది. భారత్-రష్యా వ్యూహాత్మక భాగస్వామ్యం 25వ వార్షికోత్సవం సందర్భంగా జరుగుతున్న ఈ పర్యటనలో రెండు దేశాల మధ్య 23వ ద్వైపాక్షిక సదస్సు జరగనుండడం విశేషం.ఉక్రెయిన్‌పై 2022లో రష్యా ప్రత్యేక సైనిక చర్యను ప్రారంభించిన తర్వాత పుతిన్ భారత్‌ను సందర్శించడం ఇదే మొదటిసారి. గురువారం సాయంత్రం పుతిన్ ఢిల్లీ చేరుకుంటారు. అనంతరం ఆయనకు ప్రధాని నరేంద్ర మోదీ తన అధికారిక నివాసంలో విందు ఇవ్వనున్నారు. మరుసటి రోజు శుక్రవారం ఉదయం రాష్ట్రపతి భవన్ వద్ద సంప్రదాయ స్వాగతంతో పుతిన్ భారత పర్యటన అధికారికంగా ప్రారంభమవుతుందిభారత్‌ను సందర్శించనున్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కోసం భారీ భద్రతా ఏర్పాట్లు గత కొన్ని వారాలుగా జరుగుతున్నాయి. పుతిన్ భారత్‌లో తినే ప్రతి ఆహార పదార్థాన్ని రష్యా నుంచి తెచ్చిన ల్యాబొరేటరీలో పరీక్షించనున్నారు. అంతేగాక ఆయన పర్యటనలో ప్రత్యేక



చెఫ్‌లు కూడా ఉంటారు. వారు రష్యా నుంచి తెచ్చిన వంట దినుసులతోనే పుతిన్‌కు ఆహారం తయారవుతుంది. ల్యాబ్ సిబ్బంది పరీక్షించిన తర్వాతే ఆయనకు భోజనం అందచేస్తారు. పుతిన్ ప్రయాణించే ప్రత్యేక ఓరస్ సెనట్ కారు సైతం ఆయన సందర్శనకు ముందే విమానం ద్వారా భారత్‌కు రవాణా కానున్నది.భారత్‌లో పుతిన్ విసర్జించే మలమూత్రాలను ఆయన భద్రతా సిబ్బంది ఓ సంచీలో భద్రపరిచి మాస్కోకు తీసుకువెళ్లిపోతారు. అంతేగాక పుతిన్ ఉపయోగించే టాయ్‌లెట్, టెలిఫోన్ బూత్ కూడా మాస్కో నుంచే రానున్నాయి. పుతిన్ భద్రతా బాధ్యతలను ప్రెసిడెన్షియల్ సెక్యూరిటీ సర్వీస్(ఎస్‌బీపీ) చూసుకుంటుంది. తమ అధ్యక్షుడి పర్యటనకు ముందుగానే ఆతిథ్య దేశంలోని క్రైమ్ రేటు, ఉగ్రవాదం, నిరసనలు, మతపరమైన కార్యకలాపాల గురించి ఎస్‌బీపీ ఆరాతీస్తుంది. పుతిన్ బసచేసే హోటల్‌ను కనీసం నెలరోజుల ముందుగానే ఆయన భద్రతా బృందం తనిఖీ చేస్తుంది. ఈ బృందంలో రష్యాకు చెందిన ప్రధాన భద్రతా సంస్థ ఫెడరల్ సెక్యూరిటీ సర్వీస్(ఎఫ్‌ఎస్‌బీ), ఫారిన్ ఇంటెలిజెన్స్ సర్వీస్(ఎస్‌వీఆర్) సభ్యులు కూడా ఉంటారు.అధ్యక్షుడి ఆగమనానికి ముందు హోటల్ రూములోని అన్ని ఆహార పదార్థాలు, పానీయాలు, సోపు, షాంపూ, హ్యాండ్‌వాష్, టూత్‌పేస్టు వంటి వ్యక్తిగత వస్తువులను తొలగించి వాటి స్థానంలో రష్యా నుంచి తెచ్చిన వస్తువులను ఉంచుతారు. పుతిన్ మొబైల్ ఫోన్లను ఉపయోగించరు. పూర్తి సురక్షితమైన కమ్యూనికేషన్ లైనును ఆయన ఉపయోగిస్తారు. ఇందుకోసం అధ్యక్షుడి రూములోనే ఓ టెలిఫోన్ బూత్‌ను ఆయన బృందం ఏర్పాటు చేస్తుంది. టాయ్‌లెట్‌నే కాదు హోటల్ బాత్‌రూమును కూడా పుతిన్ వాడరు.ఆయన కోసం రష్యా నుంచి మొబైల్ బాత్‌రూము వస్తుంది. దీన్ని కూడా ఆయన గదిలోనే ఏర్పాటు చేస్తారు. పుతిన్ తిరుగు ప్రయాణం కోసం ఓ విమానం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది. పుతిన్‌తో కనీసం 100 మంది ప్రయాణిస్తారు. వీరిలో వ్యక్తిగత అంగరక్షకులు, ఎస్‌బీపీ, ఫెడరల్ ప్రొటెక్టివ్ సర్వీస్ బృందాలు, ప్రోటోకాల్ ఆఫీసర్లు, పరిపాలనా సిబ్బంది, మీడియా సభ్యులు ఉంటారు. పుతిన్‌తో ప్రయాణించడానికి ముందు ఆయన బాడీగార్డులు రెండువారాల పాటు క్వారంటైన్‌లో ఉంటారు.పుతిన్ ప్రయాణించే విమానానికి రక్షణగా ఒకటి లేదా 2 విమానాలు వెన్నంటి ఉంటాయి. అధ్యక్షుడు ప్రయాణించే విమానం అత్యంత అధునాతనంగా ఉంటుంది. అత్యంత అధునాతన కమ్యూనికేషన్ వ్యవస్థ అందులో ఉంటుంది. క్షిపణి దాడులను తట్టుకునే రక్షణ వ్యవస్థ ఈ విమానం ప్రత్యేకత. అంతేగాక ఈ విమానంలో అణ్వస్త్ర కమాండ్ కంట్రోల్ బటన్ కూడా ఉంటుంది. గగనంలోనుంచే అధ్యక్షుడు అణ్వస్త్రాల ప్రయోగానికి ఆదేశించవచ్చు. విమానంలో అనేక సమావేశ గదులు, కాన్ఫరెన్స్ రూము, బెడ్‌రూము, బార్, జిమ్, మెడికల్ రూము ఉంటాయి. విమానం లోపలి భాగం బంగారు తాపడం కలిగి ఉంటుంది. ఏకకాలంలో 262 మంది ఇందులో ప్రయాణించవచ్చు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సువర్ణపాక సత్యనారాయణ బీఆర్ఎస్‌లో చేరిక

### గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన దిండిగాల రాజేందర్

ఇల్లెందు, డిసెంబర్ 04 : ఆదివాసి గిరిజన నాయకుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సువర్ణపాక సత్యనారాయణ ఆ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యుడు, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షుడు దిండిగాల రాజేందర్ సమక్షంలో ఆయన బీఆర్ఎస్‌లో చేరారు. ఇల్లెందు



మండలం తిలక్ నగర్ గ్రామ పంచాయతీ ఆలీబాబా దర్గా వద్ద బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి విజయ్ కుమార్, కార్యదర్శి రాజేశ్వర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేరిక కార్యక్రమంలో సత్యనారాయణతో పాటు 10 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా దిండిగాల రాజేందర్, సువర్ణపాక సత్యనారాయణ మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పదేండ్ల పాలనలో తెలంగాణ పల్లెలను అభివృద్ధి పథంలో సాగించారని, రైతులను, బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు పెట్టి ప్రజల గుండెల్లో నిలిచారని కొనియాడారు.మళ్లీ రానున్నది బీఆర్ఎస్ పార్టీయే అన్నారు. కేసీఆర్ పాలనలో ప్రతి పల్లె అభివృద్ధి చెందిందని, ప్రతి ఇంటికి సంక్షేమం చేరిందన్నారు. కాంగ్రెస్ పాలనలో పల్లెల్లో అభివృద్ధి ఆగిందని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరూ కేసీఆర్ సువర్ణ పాలన గురించి తలుచుకుంటూ మళ్లీ ఎప్పుడు వస్తాడా కేసీఆర్ అని ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో తిలక్ నగర్ సర్పంచ్ అభ్యర్థిగా సువర్ణపాక సత్యనారాయణను ఏకగ్రీవంగా ఆమోదించారు. పార్టీలో చేరిన వారిలో కల్తి వినోద్, తాటి బాస్, వెంకటేశ్, రాంబాబు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేస్ నాయకులు సుదర్శన్ రంగనాథ్, పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ జబ్బర్, ఉపాధ్యక్షుడు నబి, స్థానిక నాయకులు ఎండీ ముస్తఫా, సదరం మహేశ్, పోతిరెడ్డి సారంగపాణి, వెంకట్ రామ్, బోధగడ్ల వెంకన్న, స్టాలిన్, నరసయ్య, నాగరాజు, సారం మహేశ్ (చిన్నారి), నాను, వెంకటేశ్, కృష్ణవేణి, కుమార్, లక్ష్మణ్ పాల్గొన్నారు.


## ‘130 కిలోమీటర్ల వేగంతో మేం డ్రైవ్ చేయలేం’.. నితిన్ గడ్కరీ వీడియోపై కాంగ్రెస్ ఎంపీ

న్యూఢిల్లీ: కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ ప్రయాణించిన కారు 130 కిలోమీటర్ల వేగంతో ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్ వేపై ప్రయాణించింది. వైరల్ అయిన ఈ వీడియో క్లిప్‌ను కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ ప్రస్తావించారు. అస్సాంలో అలాంటి నాణ్యమైన రోడ్లు లేకపోవడంతో అంత వేగంతో తాము డ్రైవ్ చేయలేమని అన్నారు. గురువారం లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో తన రాష్ట్రంలోని రోడ్ల దుస్థితిని ఎంపీ గౌరవ్ గొగోయ్ ప్రస్తావించారు. ‘సోషల్ మీడియాలో ఒక వీడియో వైరల్ అయ్యింది. మీ కారు హైవేపై వేగంగా



వెళ్తున్నట్లు చూపించింది. అస్సాంలో అలాంటి రోడ్లు లేకపోవడంపై వేం అసూయపడుతున్నాం. టోల్ గేట్లు ఉన్నప్పటికీ రోడ్ల నాణ్యత చాలా తక్కువగా ఉన్నది. అందుకే వేం 100-130 కిలోమీటర్ల వేగంతో కారు నడపలేం’ అని అన్నారు.కాగా, అస్సాం ప్రజలు టోల్ ట్యాక్స్ చెల్లిస్తున్నప్పటికీ ఆ వీడియోలో ఉన్నట్లుగా మంచి నాణ్యత గల హైవేలు పొందలేకపోతున్నారని ఎంపీ గౌరవ్ గొగోయ్ ఆరోపించారు. ముఖ్యంగా జోర్హాట్ నుంచి దిబ్రూగఢ్ వరకు ఎన్‌హెచ్-37 పరిస్థితి దారుణంగా ఉన్నదని విమర్శించారు. ‘మీ జోక్యం తర్వాత ఝాన్జీ భాగం ఇప్పుడు మెరుగ్గా ఉన్నది. ఆ తర్వాత రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి’ అని అన్నారు.మరోవైపు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ దీనిపై స్పందించారు. భారీ వర్షాల కారణంగా హైవే దెబ్బతిన్నదని అంగీకరించారు. ‘ఎంపీ చెప్పింది నిజమే. వర్షం తర్వాత రోడ్డు దెబ్బతిన్నది. దీనిపై విచారణ కూడా నిర్వహించి పరిస్థితిని సరిదిద్దారు. రోడ్డు బాగానే ఉంటుందని నేను నమ్ముతున్నా’ అని సభకు తెలిపారు.అయితే అతి వేగం వల్ల ప్రమాదాలు జరుగుతుండగా, కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి అయిన నితిన్ గడ్కరీ తన కారులో అంత వేగంగా జాతీయ రహదారిపై ప్రయాణించడంపై విమర్శలు కూడా వచ్చాయి.

## డాన్‌బాస్ ప్రాంతానికి విముక్తి కల్పిస్తాం: వ్లాదిమిర్ పుతిన్



మాస్కో: వివాదాస్పద డాన్‌బాస్ ప్రాంతం నుంచి ఉక్రెయిన్ దళాలను తరిమికొట్టి, ఆ ప్రాంతాన్ని విముక్తి చేయనున్నట్లు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పేర్కొన్నారు. సైనిక చర్య ద్వారా అయినా లేక దౌత్యపరమైన పద్ధతిలోనైనా డాన్‌బాస్ ప్రాంతాన్ని విముక్తి చేయనున్నట్లు చెప్పారు. భారత పర్యటన సందర్భంగా ఇండియా టుడేకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. డాన్‌బాస్ ప్రాంతంలో ఉన్న డోనస్కీ, లుంగాస్కీ ప్రాంతాలు ఉక్రెయిన్ దళాలు విడిచి వెళ్లాలని పుతిన్ భావిస్తున్నారు. నాటోలో చేరే ప్రక్రియను విరమించుకోవాలన్నారు.డాన్‌బాస్ ప్రాంతాలను త్వరలోనే ఉక్రెయిన్ ఆర్మీ కోల్పోతుందని పుతిన్ తెలిపారు. ఆ ప్రాంతం నుంచి ఉగ్రవాదుల్ని సైనిక చర్యతో తరిమిస్తామని, లేదా ఉక్రెయిన్ దళాలు అక్కడ నుంచి ఉపసంహరించుకుని, యుద్ధాన్ని ఆపేయాలన్నారు. వాస్తవానికి ఆ ప్రాంతంలో అంతగా భీకర యుద్ధం జరగాల్సిన పనిలేదన్నారు. ముందు నుంచీ ఉక్రెయిన్‌కు చెబుతూ వస్తున్నామని, అక్కడ ఉన్న ప్రజలు ఉక్రెయిన్‌తో కలిసి ఉండాలనుకోవడం లేదని, వాళ్లంతా ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్నారని, స్వతంత్రం కావాలని ఓటు వేశారని, అందుకే ఉక్రెయిన్ అక్కడ నుంచి తమ దళాలను వెనక్కి తీసుకెళ్లాలని, అప్పుడు యుద్ధం ఉండదని, కానీ వాళ్లు ఫైటింగ్ కోరుకున్నట్లు పుతిన్ పేర్కొన్నారు.

## కేసీఆరే పాలనే తెలంగాణకు రక్షణ : దాస్యం వినయ్ భాస్కర్

వరంగల్ : తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ పాలనే శ్రీరామ రక్ష అని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. వేద పండితుల మంత్రోచ్ఛరణలతో రుద్ర మహా మృత్యుంజయ హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. హనుమకొండ బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా కార్యాలయంలో దీక్షా దివస్ కార్యక్రమంలో భాగంగా ఉద్యమ నేత కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు మరింత అండగా ఉండేందుకు దేవుళ్ల ఆశీస్సులు ఉండాలని సర్వమత ప్రార్థనలు నిర్వంచారు.దీక్షా దివస్ 11 రోజుల కార్యక్రమాల్లో భాగంగా



6వ రోజున పార్టీ కార్యాలయంలో కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని, ఉద్యమకారుల పోరాటాన్ని నేటి విద్యార్థులకు, రానున్న తరానికి తెలిపేందుకే 11 రోజుల పాటు కేసీఆర్ దీక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుటున్నట్లు తెలిపారు. రేపు దీక్షా దివస్‌లో భాగంగా 7వ రోజున బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్ సంకు నర్సింగరావు, సోదా కిరణ్, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీ నారాయణ, ఉడతల సారంగపాణి, నాయకులు నరెడ్ల శ్రీధర్, రమేష్, పులి రజినీకాంత్, దూలం వెంకన్న, నయీమొద్దీన్, చంద్రమోహన్, సదాంత్, శ్రీధర్, చందర్, రమేష్, ఖలీల్, విక్రమ్, శ్రీధర్ రావు, దేవమ్మ, లలిత, శ్రీకాంత్ చారి, గౌస్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ నౌకదళ దినోత్సవ శుభాకాంక్షలు....

**నంద్యాల జిల్లా జనసేన పార్టీ నాయకులు దండు మురళీ కృష్ణ....**



నంద్యాల...దేశ రక్షణలో నావికా దళ సేవలు అనిర్వచనీయం.సముద్ర సరిహద్దులను భద్రపరుస్తూ, దేశ రక్షణకు ప్రాణాలను సైతం లెక్క చేయని భారత దేశ నావికా దళ సైనికుల దేశ భక్తికి, తెగువకు సెల్యూట్.తమ ధైర్య?సాహసాలతో భారతదేశ సాగరతీరాలను నిరంతరం కాపాడుతున్న భారత నౌకాదళానికి, మన దేశ జలాలను రక్షించడంతో మీరు ప్రదర్శించే ధైర్యసాహసాలు అంకితభావానికి కృతజ్ఞతలతో, భారత నౌకాదళ యోధులందరికీ నౌకాదళ దినోత్సవ శుభాకాంక్షలు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మారచు గురు బాబు, అడ్వకేట్లు జీవీఎన్ ప్రసాద్, జీ శ్రీ చైతన్య, డి కిరణ్, డాక్టర్ జీవీఎన్ రమేష్, జనసేన రాము, జీవీఎన్ ప్రకాష్, దినేష్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు?

# మెగా పేరెంట్స్ మీటింగ్ ను విజయవంతం చేయండి...

**ఎంఈఓ రమా వెంకటేశ్వర్లు**

తుగ్గలి: ప్రజలు చైతన్యవంతులై ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వామ్యులవ్వాలని,ప్రజల భాగస్వామ్యమే ప్రగతికి సోపానమని ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ మీటింగ్ ను విజయవంతం చేయాలని మండల విద్యాధికారి రమా వెంకటేశ్వర్లు తెలియజేశారు.శుక్రవారం నిర్వహించే మెగా పేరెంట్స్ మీటింగ్ ను విజయవంతం చేసి,పదవ తరగతి ఫలితాలలో కర్నూలు జిల్లా మొదటి స్థానంలో నిలవాలని జిల్లా కలెక్టర్ అన్నారని ఎంఈఓ తెలియజేశారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల్లో మేరకు ఈ ఏడాది పదవ తరగతి పరీక్షల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిల్పడానికి ఈ సభ కీలకం కావాలని,డిసెంబర్ 6 నుండి అమలుకానున్న 100 రోజుల ప్రణాళికకు సంబంధించి ముఖ్యంగా సి మరియు డి గ్రేడ్ విద్యార్థుల పట్ల ఈ సమావేశంలో చర్చ జరగాలని వందరోజుల ప్రణాళిక అమలయ్యేందుకు చేపట్టవలసిన అన్నీ ఏర్పాట్లు చర్యలు పాఠశాల సిబ్బందిభాగస్వామ్యంతో చర్చ జరగాలని,పదవ తరగతి చదువుతున్న ఏ ఒక్క విద్యార్థి ఫెయిల్ అవ్వకుండా పటిష్టమైన చర్యలు ఈ సమావేశంలో తీర్మానించాలని, ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతపై విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడాలని



ఆయన తెలియజేశారు.ఈ మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో ప్రధానంగా మూడు విషయాలపై అనగా ప్రతి విద్యార్థి విద్యా ప్రగతి,పదవతరగతి 100 ప్రణాళిక, నాణ్యమైన మధ్యాహ్న భోజనంలపై సమగ్ర చర్చ జరగాలని ఎంఈవో తెలియజేశారు.ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతి ఒక్కరు హాజరై ఈ సమావేశం విజయవంతం చేయాలని ఎంఈవో రమా వెంకటేశ్వర్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సేక్రెడ్ కార్యాలయం నందు విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు

తుగ్గలి మండల కేంద్రమైన తుగ్గలిలో గల సేక్రెడ్ కార్యాలయం సమావేశ భవనం నందు వెన్నెల దివ్యాంగుల మండల సమాఖ్య, మండల దాతల సహకారంతో నేడు విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు మండల సమాఖ్య సభ్యులు రామాంజనేయులు,ప్రసన్న రాణి,లక్ష్మణ్ నాయక్,గోవిందరాజులు,గీతమ్మ లు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజున తుగ్గలిలో గల సేక్రెడ్ కార్యాలయం



నందు వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా జన సమీకరణ అనంతరం తుగ్గలిలోని గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీను నిర్వహిస్తామని,అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి పబ్లిక్ మీటింగ్ ను నిర్వహిస్తామని వారు తెలియజేశారు.చివరగా కార్యక్రమంలో వందన సమర్పణ అనంతరం భోజన విరామం ఉంటుందని సమాఖ్య సభ్యులు తెలియజేశారు.కావున ఈ కార్యక్రమానికి విభిన్న ప్రతిభావంతులందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు

# ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన దివ్యాంగుల సంక్షేమ సంఘం,,,

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివ్యాంగులకు ఇంద్రధనస్సు, వరాలు ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపిన నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు.**

నంద్యాల...ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంద్రధనస్సు పేరుతో దివ్యాంగులకు ఏడు వరాలు ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలిపేందుకు నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం, సంఘం కార్యాలయంలో గురువారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రమణయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు, తెలుగు దేశం పార్టీ నాయకులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని దివ్యాంగులతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు



తెలియజేసారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ,రమణయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు వేల రూపాయలు ఉన్న పెన్షన్ 6000 కు పెంచి దివ్యాంగుల సంక్షేమానికి సహకరించారని, ఇప్పుడు ఇంద్రధనస్సు పేరుతో ప్రత్యేకంగా దివ్యాంగుల సమగ్ర అభివృద్ధికి ఏడు వరాలు ప్రకటించడం హర్షనీయమన్నారు. ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం, స్థానిక సంస్థల్లో,కార్పొరేషన్స్, పబ్లిక్ సెక్టార్ ఎంటర్ప్రైజెస్‌లో కనీసం ఒక దివ్యాంగ ప్రతినిధికి నామినేటెడ్ పదవి, ఆర్థిక సబ్సిడీ పథకం,అన్ని క్రీడా కార్యక్రమాలు,టాలెంట్ డెవలప్మెంట్ స్కీములు అందుబాటులో ఉంచుతామని,బహుళ అంతస్తులు కలిగిన ప్రభుత్వ హౌసింగ్ ప్రాజెక్టుల్లో గ్రౌండ్ ఫ్లోర్ కేటాయిస్తామని, బాపట్లలో వినికిడి లోపం ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేస్తామని,రెసిడెన్షియల్ స్కూల్స్,కాలేజీలు,హాస్టల్స్‌లో యుచదివే దివ్యాంగ విద్యార్థులకు అదే చోట పెన్షన్ పంపిణీ చేస్తామని, అన్ని జిల్లా కేంద్రాలతో పాటు రాష్ట్ర స్థాయిలో అమరావతిలో 'దివ్యాంగ్ భవన్' లుఏర్పాటు చేస్తామని,దివ్యాంగులకు అనుకూలమైన, సౌకర్యవంతమైన రాజధానిగా అమరావతిని నిర్మిస్తామని ప్రకటించి దివ్యాంగుల సంక్షేమానికి అభివృద్ధికి బాటలు పరచిన కూటమి ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లకు,నంద్యాల లో జరిగిన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం లో దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తామని ప్రకటించిన రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ కు నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం,జిల్లా పారా స్పోర్ట్స్ సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి కృష్ణ, రమణయ్య లతో పాటు సంఘం ప్రధాన కార్యదర్శి రాములింగం,ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి,వెంకటరావు, నిర్వాహక కార్యదర్శి మధు కుమార్, కార్యాలయ కార్యదర్శి మధు, కార్యవర్గ సభ్యులు మహాలక్ష్మమ్మ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం.

**: - జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**
**హెల్మెట్ ధరించండి - సురక్షితంగా ప్రయాణించండి.**




కర్నూలు :- కర్నూలు జిల్లా లో రహదారి భద్రత మన జీవితాలకు రక్షణ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు కర్నూలు పోలీసు అధికారులు, సిబ్బంది ఆయా పోలీసుస్టేషన్ల పరిధులలో ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయడం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విస్తృతంగా హెల్మెట్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో తలకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచిస్తున్నారు. హెల్మెట్ కొని తెచ్చుకుని ధరించి వాహనం నడిపే విధంగా అవగాహన చేస్తున్నారు. తప్పనిసరి పరిస్థితులలో జరిమానా విధిస్తున్నారు. రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధారణ చేయకపోవడం వలననే ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని, తమ విలువైన ప్రాణాలు కాపాడు కోవడానికి హెల్మెట్ చాలా అవసరమని,



ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని తెలియ జేస్తూ పోలీసులు అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. హెల్మెట్ ధరించి ప్రయాణం చేస్తే సురక్షితమని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని తెలియజేస్తున్నారు.

## మాజీ గవర్నర్ స్వర్గీయ కొణిజేటి రోశయ్య 4 వ వర్ధంతి నీ కర్నూలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన :- కాంగ్రెస్ పార్టీ నాయకులు,

కర్నూలు :- అపర చాణక్యుడు కొనిజేటి రోశయ్య ని సిటి కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష అభిప్రాయపడ్డారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మాజీ ముఖ్యమంత్రి వర్యులు, మాజీ గవర్నర్ స్వర్గీయ కొణిజేటి రోశయ్య నాలుగవ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగిన కార్యక్రమంలో జిలానీ భాష మాట్లాడుతూ రోశయ్య 1933 జూలై 4న జన్మించారని అంచెలంచెలుగా ఎదిగి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా, రాష్ట్ర మంత్రిగా, కాంగ్రెస్ ప్రభుత్వాలలో కీలకమైన ఆర్థిక శాఖ మంత్రిగా 15 సార్లు బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందని రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను సునాయాసంగా గట్టెక్కించిన మేధావి రోశయ్య ని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ మెంబర్ ఎం సుధాకర్ బాబు మాట్లాడుతూ ప్రతిపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలకు రోశయ్య చమత్కారంతో సమాధానాలు చెప్పే వారని, 2009లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రమాదంలో మరణించినప్పుడు ఆపధర్మ ముఖ్యమంత్రిగా పని చేశారని, 2019 సంవత్సరం తమిళనాడు గవర్నర్ గా పనిచేశారని అనంతరం 2021 డిసెంబర్ 4న రోశయ్య మరణించారని ఆయన సేవలను కొనియాడారు. ముందుగా పార్టీ కార్యాలయంలో రోశయ్య చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి బాషా, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్ సి బజారన్న, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, రాష్ట్ర కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐఎన్టీయూసీ సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, మైనార్టీ సెల్ సెక్రెటరీ వసిభాష, కాంగ్రెస్ నాయకులు, బి సుబ్రహ్మణ్యం, డబ్ల్యు సత్యరాజు, మాలిక్ భాష, కేశవ రెడ్డి, అతిఫ్ ఆలీఖాన్, సలీం మొదలగు వారు పాల్గొన్నారు.

# కర్నూల్ నగరం నుండి విజయవాడకు రైళ్ల సౌకర్యాలు కల్పించలి,

**:- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్,**



కర్నూలు :- కర్నూల్ నగరం నుండి విజయవాడకు రైల్వే సౌకర్యం కల్పించాలని కోరుతూ రైల్వే మినిస్టర్ కి వినతి పత్రం ఇవ్వాలని సిపిఎం పార్టీ పార్లమెంట్ సభ్యులు సచ్చితానందం కి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ ఢిల్లీలో ఆయన క్వార్టర్స్ లో కలిసి వినతిపత్రం అందజేశారు.

# ఎల్లార్తిలో భక్తి మధ్య భక్త కనకదాసు విగ్రహా ఆవిష్కరణ..



డిసెంబర్ 04:హోలగుంద మండలం ఎల్లార్తి గ్రామంలో గురువారము ఆధ్యాత్మిక స్ఫూర్తితో నిండిపోయింది. గ్రామమంతా భక్తి భావన ఉట్టిపడేలా శ్రీ భక్త కనకదాసు నూతన విగ్రహ ప్రారంభోత్సవం గ్రామ ప్రజల హర్షోత్సాహాలతో జరిగింది. పుణ్యక్షేత్ర వాతావరణాన్ని తలపిస్తూ మంత్రోచ్చరణలు, హరినామ సంకీర్తనల మధ్య కార్యక్రమం శుభారంభమైంది.విగ్రహ ఆవిష్కరణకు విచ్చేసిన ప్రముఖ పీఠాధిపతులు కాగినెలి సిద్ధ రామానంద స్వామి, దమ్మురు గోవర్ధన్ స్వామిలు గ్రామ ప్రజలకు దివ్య ఆశీర్వచనాలు అందించారు. కనకదాసు జీవిత సారాన్ని?సమానత్వం, భక్తి, సేవ, సద్గుణాలు?స్వామిజీలు తమ ఉపన్యాసంలో ప్రస్తావించడంతో అక్కడి వాతావరణం మరింత ఆధ్యాత్మికంగా మారింది.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ?కురుమ కార్పొరేషన్ చైర్మన్ మన్వి దేవేంద్రప్ప పాల్గొని, పూజలో భాగస్వామ్యులై స్వాముల దీవెనలు గ్రహించారు. సమాజ అభ్యున్నతికి కనకదాసు బాట చూపిన విలువలను ప్రతి కుటుంబం ఆచరించాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు.కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివ ప్రసాద్, జెడ్పిటిసి శేషప్ప, లింగన్న, శశికళ,మాజీ అయ్యాలప్ప, కర్నూలు జిల్లా మదాసి మదారి కురువ సంఘం నాయకులు ఎల్లార్తి పెద్ద దర్గప్ప, మహేంద్రతో పాటు పలు గ్రామాల నుంచి వచ్చిన మాజీ ప్రజాప్రతినిధులు, కుల సంఘ నాయకులు, భక్తజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సాంప్రదాయ నృత్యాలు, హరినామ సంకీర్తనలు, భక్తి గీతాలతో ఎల్లార్తి గ్రామం ఎంతోకాలం గుర్తుండిపోయే ఆధ్యాత్మిక వేడుకను చూసింది. కనకదాసు విగ్రహ ప్రతిష్టతో గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం, భక్తి విలువలు మరింత వికసించాలని భక్తులు ఆకాంక్షించారు..

# స్మార్ట్ సిటీ పెండింగ్ ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయండి.

**స్మార్ట్ సిటీ ఛైర్మన్, కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్.**



తిరుపతి డిశంబర్ 4 ంస్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ లో పెండింగ్ లో ఉన్న వాటిని త్వరగా పూర్తి చేయాలని స్మార్ట్ సిటీ చైర్మన్, కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. గురువారం తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ 41 బోర్డు సమావేశం స్మార్ట్ సిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. స్మార్ట్ సిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ సుబ్బరాయుడు, ఇండిపెండెంట్ డైరెక్టర్లు డాక్టర్ రమాశ్రీ, డాక్టర్ రామచంద్రా రెడ్డి, ఇంజనీర్ ఇన్ చీఫ్ లు ఆన్లైన్ ద్వారా పాల్గొనగా తుడా కార్యాలయం నుండి స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, కమిషనర్ ఎన్.మౌర్య పాల్గొని పలు అంశాలపై చర్చించి ఆమోదం తెలిపారు. నగరంలో సిసి కెమెరాల ఏర్పాటు ప్రదేశాలు, పెండింగ్ ప్రాజెక్ట్ ల గూర్చి స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, కమిషనర్ వివరించారు. స్మార్ట్ సిటీ కి నిధులు మంజూరు చేసేలా ప్రభుత్వానికి లేఖ రాయాలని కలెక్టర్ స్మార్ట్ సిటీ అధికారులను ఆదేశించారు. ఇంటిగ్రెటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రాజెక్ట్ లో నగరంలో సిసి కెమెరాల ఏర్పాటు చేసే ప్రదేశాలను తనిఖీ చేయాలని నిర్ణయించారు. స్మార్ట్ సిటీ లో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టు లను త్వరగా పూర్తి చేసేలా నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, ఈ.ఈ.రవి, డి.ఈ.లు మధు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# నక్ష పథకానికి రూ.125 కోట్లు

విజయవాడ, డిసెంబర్ 4, ఏపీకి కేంద్రం మరో శుభవార్త వినిపించింది. నక్ష కార్యక్రమం కింద రాష్ట్రానికి నిధులు మంజూరు చేసింది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. నక్ష కార్యక్రమం అమలులో చూపిన ప్రగతికి గానూ.. రూ.125 కోట్లు కేటాయించినట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. మరోవైపు నక్ష కార్యక్రమం కింద పట్టణాలు, నగరాల్లో పబ్లిక్, ప్రైవేట్ ఆస్తులకు ప్రాపర్టీ కార్డులు మంజూరు చేస్తారు. ఏపీలోని పది ప్రాంతాల్లో ప్రస్తుతం పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం మరో శుభవార్త అందించింది. ఏపీకి రూ. 125 కోట్లు మంజూరు చేసింది. నక్షా కార్యక్రమం కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం రూ.125 కోట్లు మంజూరు చేసినట్లు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. నక్ష, శాసి కార్యక్రమాల కింద పట్టణ భూసమీకరణ వ్యవస్థ ఆధునీకరణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చూపిన ప్రగతిని గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఈ రూ.125 కోట్లు నిధులు మంజూరు చేసినట్టు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పది పట్టణ స్థానిక సంస్థల్లో చూపిన పురోగతిని గుర్తించి ఈ నిధులు మంజూరు చేసినట్లు.. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి, సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రం ముందుకు సాగుతోందన్నారు.మరోవైపు నక్ష కార్యక్రమం కింద ప్రైవేటు, ప్రభుత్వ ఆస్తులకు ప్రాపర్టీ కార్డులు జారీచేస్తారు. ఈ కార్యక్రమం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పది మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లను కేంద్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసింది.ఈ ప్రాంతాల్లో 2026 మార్చి ఆఖరి నాటికి ప్రాజెక్టు పూర్తిచేసి పబ్లిక్, ప్రైవేట్ ఆస్తులకు ప్రాపర్టీ కార్డులు జారీ చేస్తారు. అనంతరం రెండో విడతలో రాష్ట్రంలోని మరికొన్ని పట్టణాలకు ఈ ప్రాజెక్టును విస్తరిస్తారు. మరోవైపు పైలెట్ ప్రాజెక్టు కోసం ఏపీలోని అనంతపురం, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, కాకినాడ, ఏలూరు, కర్నూలు, తిరుపతి, మంగళగిరి-తాడేపల్లి, కుప్పం మున్సిపాలిటీని ఎంపిక చేశారు.భారత ప్రభుత్వం నగరాలు, పట్టణాల్లో భూ రికార్డులను ఆధునీకరించడానికి, రికార్డులను సమగ్రపరచడానికి ప్రారంభించిన పైలట్ కార్యక్రమం. పట్టణ ప్రణాళికను మెరుగుపరచడంతో పాటుగా.. వివాదాలను తగ్గించేందుకు, ఖచ్చితమైన, నవీనమైన, ఉమ్మా-ఇంటిగ్రేటెడ్ డేటాబేస్‌లను సృష్టించడం ఈ కార్యక్రమం లక్ష్యం. అలాగే భూమి సంబంధిత వివాదాలు, మోసాలను తగ్గించడానికి ఈ కార్యక్రమాన్ని తీసుకువచ్చారు.మరింత ఖచ్చితమైన రికార్డుల ద్వారా మున్సిపల్ ఆదాయ సేకరణను మెరుగుపరచడంలో సహాయపడటం కూడా ఓ ఉద్దేశం. 27 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాలలోని పట్టణ ప్రాంతాలలో పైలెట్ ప్రాజెక్టుగా దీనిని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సర్వే ఆఫ్ ఇండియా, ఔఐఅూఎ, ఇతర సంస్థల సాంకేతిక సహకారం అందిస్తున్నాయి.

# 5 వేల కిలోమీటర్ల పాదయాత్రకు అంతా సిద్ధం

కడప, డిసెంబర్ 4, అది మామూలు ఓటమి కాదు. గెలుపు కూడా అంతే రీసౌండ్ చేయాలి. కమ్ బ్యాక్ ఆ ఓటమిని మరిపించేలా ఉండాలి. బౌన్స్ బ్యాక్ హిస్టరీని రిపీట్ చేయాలి. ఇదే ఎజెండాతో ఉన్నారట వైసీపీ అధినేత జగన్. మళ్లీ పవర్‌లోకి వచ్చి సత్తా చాటాలని స్కెచ్ వేస్తోన్న ఫ్యాన్ పార్టీ అధినేత..టూ ఇయర్స్ ప్లాన్‌ను రెడీ చేసి పెట్టుకున్నారట. ఎన్నికలకు ముందు రెండేళ్లు జనంలోనే ఉండేలా షెడ్యూల్ ప్రిపేర్ చేసి పెట్టుకున్నారట. ముందు జిల్లాల టూర్, ఆ తర్వాత పాదయాత్రతో ప్రజాక్షేత్రంలోనే గడిపేలా రూట్‌మ్యాప్ సిద్ధం చేస్తున్నారట. ఇంతకు జగన్ ప్లానేంటి? అధినేత పాదయాత్ర వైసీపీని తిరిగి పవర్‌లోకి తెస్తుందా?సైలెంట్‌గానే ఉన్నారు. అప్పుడప్పుడు సమయం సందర్భం చూసి మాట్లాడుతున్నారు. అలా అని తమ అధినేత లైట్ తీసుకోలేదంటున్నారు ఫ్యాన్ పార్టీ లీడర్లు. 2029లో ఫ్యాన్ స్పీడును తట్టుకోవడం ఎవరి తరం కాదని..మళ్లీ అదే స్థాయిలో తిరిగి పవర్‌లోకి వస్తామని ధీమాగా చెబుతున్నారు. ఈ క్రమంలోనే పార్టీని సెట్‌రైట్ చేసే పనిలో ఉన్నారట వైసీపీ అధినేత జగన్. ముందుగా నియోజకవర్గ ఇంచార్జ్‌లను మారుస్తూ..పనిచేస్తూ వారికి దిశానిర్దేశం చేస్తూ..తాను గ్రౌండ్‌లోకి దిగే నాటికి అంతా సిద్ధంగా ఉండేలా ప్లాన్ చేస్తున్నారట.న్యూఇయర్‌లో సరికొత్తగా..అంటే కూటమి రెండేళ్ల పాలన పూర్తయ్యే నాటికి జగన్ దూకుడు పెంచుతారని అంటున్నారు. వచ్చే ఏడాది సమ్మర్‌లో మొదట జిల్లాల టూర్‌కు ప్లాన్ చేస్తున్నారట జగన్. అంతలోపే అన్ని నియోజకవర్గాలకు ఇంచార్జ్‌ల నియామకం పూర్తి..సమన్వయకర్తలను యాక్టీవ్ చేయడంతో పాటు..పోరుబాటతో నిత్యం ప్రజల్లో ఉండేలా వ్యూహరచన రెడీ చేసి పెట్టారట. జిల్లాల టూర్ అయిపోగానే..పాదయాత్రకు శ్రీకారం చుట్టబోతున్నారట జగన్.ఈ 15 నెలల కాలంలో వైసీపీ పెద్దగా ఆందోళన కార్యక్రమాలేం చేపట్టలేదు. ఓటమి నుంచి తేరుకోవడానికి చాలా టైమ్ పట్టింది. ఆ తర్వాత కూటమి ప్రభుత్వ విధానాలపై ప్రశ్నిద్దామంటే నేతలను కేసులు వెంటాడాయి. చాలా నియోజకవర్గాల్లో లీడర్లు యాక్టీవ్‌గా లేరు. క్యాడర్ నైరాశ్యంలో ఉంది. ఇంకో రెండు మూడు నెలలు అయితే అందరూ రంగంలోకి దిగుతారని..ఆ తర్వాత అధినేత ఫీల్డ్‌లోనే ఉంటారని అంటున్నారు.మరోసారి పాదయాత్రకు సిద్ధమవుతున్నారట జగన్. 2019 ఎన్నికలకు ముందు దాదాపు 3వేల 650 కిలోమీటర్లు పాదయాత్ర చేసి 151 సీట్లతో అధికారాన్ని చేపట్టిన జగన్..మళ్లీ అధికారంలోకి రావాలంటే పాదయాత్ర ఒక్కటే మార్గంగా భావిస్తున్నారట. తెలుగు రాష్ట్రాల్లో పాదయాత్ర చేసిన ప్రతి నాయకుడు తదుపరి ఎన్నికల్లో గెలుస్తున్నారనే సెంటిమెంట్ కూడా జగన్‌ను రెండోసారి పాదయాత్ర చేసేలా ఉసిగొల్పుతోందని అంటున్నారు. ఈసారి దాదాపు 5వేల కిలోమీటర్ల పాదయాత్ర చేయాలని భావిస్తున్న జగన్..ఇప్పటి నుంచి పాదయాత్ర ఏర్పాట్లు, రూట్ మ్యాప్‌పై దృష్టి పెట్టారని టాక్.2029 ఎన్నికల వరకు జనంలోనే ఉండాలనుకుంటున్న జగన్..అదును చూసి అతిపెద్ద అస్త్రంతో రంగంలోకి దిగుతారని అంటున్నారు. సరిగ్గా ఎన్నికలకు రెండేళ్ల ముందు పాదయాత్రను ప్రారంభించే అవకాశాలు ఉన్నాయట. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర మాత్రమే అయింది. మరో ఏడాదిన్నర తర్వాత పాదయాత్ర స్టార్ట్ చేసి ఎన్నికల నోటిఫికేషన్ వరకు జనంలోనే ఉండాలని వైసీపీ అధ్యక్షుడు జగన్ నిర్ణయించారని అంటున్నారు.సీఎం అయిన తర్వాత ప్రజలతో గ్యాప్ పెరిగిందని..2024లో అధికారం కోల్పోవడానికి అది కూడా ఓ కారణంగా చెబుతున్నారు. సాధారణ జనానికే కాదు..ఎమ్మెల్యేలు, ఎంపీలకు కూడా తగిన సమయం ఇచ్చే వారు కాదన్న ప్రచారం జనంలోకి బలంగా వెళ్లింది. అప్పటి ప్రతిపక్షం కూడా ఇదే అంశాన్ని ఎక్కువగా ప్రచారం చేసింది. అయితే ఈ ప్రచారానికి చెక్ పెట్టాలన్న ఆలోచనతో ఉన్న జగన్.. తానెప్పుడూ జనం మనిషినే అని నిరూపించుకోవాలని భావిస్తున్నారట.

# ఆ మూడు లెక్కేంటీ...

గుంటూరు, డిసెంబర్ 4, అమరావతి పరిధిలోని పలు గ్రామాలు మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోకి వచ్చాయి. ఇకపై ఈ గ్రామాల్లో భవన నిర్మాణ అనుమతులు, అభివృద్ధి పనులకు కమిషనర్ ఆమోదం తప్పనిసరి. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మార్పుతో పనులు వేగవంతం అవుతాయని, ప్రజలకు మేలు జరుగుతుందని అధికారులు తెలిపారు. అమృత్ 2.0 కింద తాగునీటి సరఫరా, మురుగునీటి కాలువల ఆధునికీకరణ పనులు కూడా త్వరలో ప్రారంభం కానున్నాయి.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పరిధిలోని గ్రామాలు మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ కిందకు వెళ్లిపోయాయి. ఇకపై ఈ గ్రామాల్లోని ప్రజలు మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో భవన నిర్మాణ అనుమతులు, అభివృద్ధి పనులకు సంబంధించి అనుమతులు తీసుకోవాలి. ఈ మేరకు అధికారాలను కమిషనర్‌కు బదలాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అమరావతి పరిధిలోని పెనుమాక, నవులూరు, నిడమర్రు, ఉండవల్లి గ్రామాలు మినహా అన్ని గ్రామాలు పరిధిలోకి వచ్చాయి. సీఆర్‌డీఏ కార్యనిర్వాహక కమిటీ ఈ ప్రతిపాదనను ఆమోదించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.ఇంతకుముందు మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో పలు అనుమతులకు సీఆర్‌డీఏ కమిషనర్ ఆమోదం తప్పనిసరిగా ఉండేది. ఇప్పుడు ఆ అధికారాలన్నీ కమిషనర్‌కే సంక్రమించాయి. ఈ మార్పుతో భవన నిర్మాణ అనుమతులు, అభివృద్ధి పనుల ప్రక్రియ వేగవంతం అవుతుందని భావిస్తున్నారు. ఈ అధికారాల బదలాయింపుతో స్థానిక ప్రజలకు, వ్యాపారవేత్తలకు మేలు జరుగుతుందని అధికారులు తెలిపారు. ఇకపై కమిషనరే అన్ని అనుమతులను మంజూరు చేస్తారు. ఇది అమరావతి అభివృద్ధిలో ఒక ముఖ్యమైన ముందడుగు అని చెప్పవచ్చు.ఇకపై అమరావతి పరిధిలోని గ్రామాల ప్రజలు.. భవన నిర్మాణాలు, లే అవుట్లకు అనుమతుల్ని ఓఓఅ నుంచి తీసుకోవాల్సి ఉంటుంది. వీటితో పాటుగా సఆమోదిత లేఔట్లలో ప్లాట్ల విభజన, టీడీఆర్ బాండ్లతో అదనపు అంతస్తుల ఏర్పాటు, క్వారీలకు నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం (ఎన్‌వోసీ) జారీ, సినిమా థియేటర్లకు ఎన్‌వోసీ జారీ, పెట్రోల్ బంకులు, ఫిల్లింగ్ స్టేషన్లకు ఎన్‌వోసీతో పాటుగా మిగిలిన మినహాయింపుల కోసం వచ్చిన దరఖాస్తులు కమిషనర్‌కు పంపాల్సిందే' అంటున్నారు.మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్‌కు సంబంధించి అమృత్ 2.0 పనులు త్వరలోనే ఊపందుకోనున్నాయి. ప్రభుత్వం ఈ పనులకు సంబంధించి తాజాగా మరోసారి టెండర్లు పిలుస్తోంది. బుధవారం నుంచి ఆన్‌లైన్‌లో బిడ్లు మొదలయ్యాయి.. ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని 86 పనులు చేపట్టనున్నారు. అమృత్ 2.0 కింద పట్టణాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థలను మెరుగుపరుస్తారు. అలాగే మురుగునీటి కాలువల ఆధునికీకరణ, పచ్చదనం పెంపు వంటి అంశాలు ఉన్నాయి. గత ప్రభుత్వం ఈ పనులు పట్టించుకోలదేనే విమర్శలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం జూన్‌లో పాత ధరలతో టెండర్లు పిలిచింది.. దీంతో కాంట్రాక్టర్‌లు ఆసక్తిగా లేరు. ఈ క్రమంలో రివైజ్డ్ ధరలతో మరోసారి టెండర్లు పిలుస్తున్నారు.ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లో రూ.1,038 కోట్ల విలువైన 86 అభివృద్ధి పనులకు టెండర్లు ఆహ్వానించారు. ఈ పనుల్లో నీటి సరఫరా, సీవేజ్ మేనేజ్‌మెంట్, పార్కుల అభివృద్ధి వంటివి ఉన్నాయి. పన్నులు, జీఎస్టీ, సీనరేజి ఛార్జీలతో కలిపి మొత్తం వ్యయం రూ.1,595 కోట్లుగా అంచనా వేశారు. టెండర్లు దాఖలు చేయడానికి ఈ నెల 23 వరకు గడువు ఉంది. 27న ప్రైస్ బిడ్స్ తెరుస్తారు. ఈ 86 పనుల్లో 31 నీటి సరఫరాకు సంబంధించినవి. మరో 6 పనులు సీవేజ్ మేనేజ్‌మెంట్ (మురుగునీటి నిర్వహణ) కోసం కేటాయించారు. మిగిలిన 49 పనులు పచ్చదనం, పార్కుల అభివృద్ధికి ఉద్దేశించినవి.

# నేడు అంతర్జాతీయ వాలంటీర్స్ దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

అంతర్జాతీయ స్వచ్ఛంద దినోత్సవాన్ని(వాలంటీర్స్ దినోత్సవం) ప్రతి సంవత్సరం డిసెంబరు 5వ తేదీన నిర్వహించబడుతుంది. ప్రపంచవ్యాప్తంగా శాంతి, అభివృద్ధిలకు మద్దతుగా వాలంటీరిజాన్ని మెరుగుపరచడంతోపాటు... కష్టాల్లో ఉన్నవారిని ఎలాంటి లాభాపేక్ష లేకుండా రక్షించేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న వారందరి సేవను గుర్తించుకునేందుకు ఈ దినోత్సవం జరుపబడుతుంది.ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 1985, డిసెంబర్ 17 తేదీన చేసిన 40/212 తీర్మానంలో ప్రతి సంవత్సరం డిసెంబరు 5వ తేదీన స్వచ్ఛంద దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించింది. ఐక్యరాజ్య సమితి ఇందులో కీలకపాత్ర పోషిస్తుండగా, రెడ్‌క్రాస్, స్కౌట్స్ అండ్ గైడ్స్, వంటి అనేక ఎన్‌జిఒ సంస్థలు ఈ స్వచ్ఛంద సేవకు తమవంతు సహకారాన్ని అందిస్తున్నాయి.

# ఆశా కిరణమేనా...విశాఖ నుంచి వర్క్

విజయవాడ, డిసెంబర్ 4, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వంగవీటి రంగా కుమార్తె ఆశా కిరణ్ ఎంట్రీపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. రంగా ఆశయ సాధనకు కృషి చేస్తానని.. ఇకపై ప్రజలతోనే తన ప్రయాణమని ఆమె ప్రకటించడంతో అంచనాలు ఏర్పడ్డాయి. రాజకీయాల్లోకి వస్తారా లేదా అనేదానిపై తాజాగా ఆశా కిరణ్ స్పష్టతనిచ్చారు. వచ్చే మూడేళ్ల పాటు తన సేవా కార్యక్రమాలు, పనితీరును అందరూ చూస్తారని.. ఆ తర్వాత రాధా రంగ మిత్ర మండలి పెద్దల సూచలన మేరకు రాజకీయ నిర్ణయం ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతానికైతే జకీయాల్లోకి రావడం లేదని, ఏ పార్టీలో చేరడం లేదన్నారు.ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. రాష్ట్ర రాజకీయాల్లోకి మరో వారసురాలు ఎంట్రీ ఇచ్చేందుకు రంగం సిద్ధం అయింది. ఇటీవల వంగవీటి రంగా విగ్రహానికి నివాళులు అర్పించిన తర్వాత.. ఆయన కుమార్తె ఆశా కిరణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇకపై తాను రంగా ఆశయ సాధన కోసం కృషి చేస్తానన్నారు. గత కొంత కాలంగా ప్రజా జీవితానికి దూరంగా ఉన్నానని.. ఇకపై తన పూర్తి ప్రయాణం ప్రజలతోనే ఆశా కిరణ్ చెప్పారు. ఇకపై విజయవాడ ప్రజలకు ఏ కష్టం వచ్చినా.. వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. దీంతో ఆమె రాజకీయాల్లోకి వస్తారని జోరుగా ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో తన పొలిటికల్ ఎంట్రీపై ఆశా కిరణ్ క్లారిటీ ఇచ్చారు.వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా రంగనాడు' పేరుతో డిసెంబరు 26న విశాఖపట్నంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ క్రమంలో రాధా రంగ రాయల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రంగనాడు పోస్టర్‌ను రంగ ఆశా కిరణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆశా కిరణ్.. రాధా రంగ మిత్ర మండలి సభ్యులను చూస్తే ఒక కుటుంబాన్ని చూసినట్లుగా అనిపిస్తోందన్నారు. రంగనాడు.. కుల, మత, రాజకీయాలకు అతీతంగా జరిగుతోందన్నారు. ఇది రంగా అభిమానులు కోసం నిర్వహించే సభ అని.. అన్ని పార్టీల్లో ఉన్న రంగా అభిమానులు రావాలని పిలుపునిచ్చారు. చేయి చేయి కలుపు చేజారదు అంటూ తన తండ్రి రంగా చెప్పేవారని.. ఇప్పుడు అదే నినాదంతో రాధారంగ మిత్ర మండలిని రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేస్తామని ఆశా కిరణ్ అన్నారుఈ సందర్భంగా తన పొలిటికల్ ఎంట్రీపై వంగవీటి ఆశా కిరణ్ క్లారిటీ ఇచ్చారు. రాజకీయ అరంగేట్రంపై ఇప్పటివరకు ఎలా నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. ఇక్కడికి రాధారంగ మిత్ర మండలి తరఫున పనిచేయడానికి మాత్రమే వచ్చానన్నారు. తనకు ఇప్పుడు ఏ పార్టీతో సంబంధం లేదని, చారిటీ కింద రాధారంగ మిత్ర మండలి పని చేస్తుందని తెలిపారు. తన రాజకీయ నిర్ణయం ఏమైనా ఉంటే తర్వాత చెబుతానన్నారు. అందుకే ఎటువంటి రాజకీయ ప్రకటన చేయడం లేదని.. ఏ పార్టీ లో చేరడం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతానికి ప్రజలకు తన వంతుగా సేవ చేస్తానని, రాధా రంగ మిత్ర మండలి కార్యక్రమం విస్తృతం చేస్తామని చెప్పారు. వచ్చే మూడేళ్లు తన పని తీరు, సేవా కార్యక్రమాలను అందరూ చూస్తారని.. ఆ తర్వాత రాధారంగ మిత్ర మండలి పెద్దల ఆదేశాలు, సూచనల ప్రకారం తన రాజకీయ నిర్ణయం ఉంటుందని క్లారిటీ ఇచ్చారు.తన సోదరుడు వంగవీటి రాధాకృష్ణతో తనకు ఎలాంటి విభేదాలు లేవని ఆశా కిరణ్ తెలిపారు. అనవసరంగా తప్పుడు వార్తలు ప్రచారం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. విశాఖలో జరిగే సభకు వంగవీటి రాధాకృష్ణను కూడా ఆహ్వానించారని చెప్పారు.

# మచిలీపట్నం, రేపల్లె రైల్వే పనులు షురూ

గుంటూరు, డిసెంబర్ 4, లైంది. దివిసీమ, అవనిగడ్డ ప్రజల చిరకాల కోరిక నెరవేరనుంది. అంతేకాదు, మచిలీపట్నం-నర్సాపురం, రేపల్లె-బాపట్ల మధ్య కొత్త లైన్లు, గూడూరు-విజయవాడ మధ్య నాలుగో లైన్, విజయవాడ బైపాస్ లైన్ల పనులు కూడా రానున్నాయి. రాష్ట్రంలో రైల్వే అభివృద్ధికి కేంద్రం భారీగా నిధులు కేటాయిస్తోంది. రైల్వే లైన్లకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం తీపికబురు చెప్పింది.. కొత్త రైల్వే లైన్లపై రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు. మచిలీపట్నం-రేపల్లె మధ్య కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి అవసరమైన డీపీఆర్ (వివరాల ప్రాజెక్ట్ నివేదిక) తయారీ కోసం క్షేత్రస్థాయి సర్వే ప్రారంభమైందని తెలిపారు. లోక్‌సభలో మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి అడిగిన ప్రశ్నకు సమాధానం



ఇచ్చారు. ఈ కొత్త రైల్వే లైన్ నిర్మాణం ఎప్పటిలోగా పూర్తవుతుంది, 2026-27 బడ్జెట్‌లో ఈ ప్రాజెక్టును చేరుస్తారా లేదా అని ప్రశ్నించారు. ప్రస్తుతం డీపీఆర్ సిద్ధమవుతోందని.. దివిసీమ, అవనిగడ్డ ప్రజల చిరకాల డిమాండ్ అయిన ఈ ప్రాజెక్టుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.ఏపీలోరేపల్లె-మచిలీపట్నం రైల్వే లైన్ కీలకమైన ప్రాజెక్ట్ అని.. దీనికి ప్రాధాన్యత ఇస్తున్నామని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. డీపీఆర్ తయారీతో పాటు, మచిలీపట్నం-నర్సాపురం మధ్య 74 కిలోమీటర్లు, రేపల్లె-బాపట్ల మధ్య 46 కిలోమీటర్ల కొత్త లైన్ల నిర్మాణం చేపడతామన్నారు. గూడూరు-విజయవాడ మధ్య 293 కిలోమీటర్ల నాలుగో లైన్, 49 కిలోమీటర్ల పొడవైన విజయవాడ బైపాస్ లైన్ (ఇందుపల్లి-దుగ్గిరాల)ల డీపీఆర్‌ల తయారీకి అవసరమైన సర్వే చేపట్టడానికి అనుమతులు మంజూరు చేసినట్లు మంత్రి అశ్వినీ వైష్ణవ్ వివరించారు.విజయవాడ-తెనాలి మధ్య మూడవ రైల్వే లైన్ నిర్మాణం వేగంగా జరుగుతోందని కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. కృష్ణా జిల్లా గుడివాడ - గుంటూరు జిల్లా దుగ్గిరాల మధ్య కొత్త రైల్వే లైన్నిర్మాణం కోసం ప్రస్తుతం సర్వే పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. కృష్ణా జిల్లా గుడివాడ, పశ్చిమగోదావరి జిల్లా భీమవరం, నర్సాపురం మధ్య అదనపు రైల్వే లైన్ల కోసం (డబ్లింగ్) పనులు ఇప్పటికే పూర్తి చేశామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 2014కు ముందు రైల్వే బడ్జెట్ కేవలం రూ.886 కోట్లు మాత్రమే ఉండేదని మంత్రి గుర్తు చేశారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు ఏకంగా రూ.9,417 కోట్ల భారీ బడ్జెట్‌ను కేటాయించామన్నారు.2009 నుంచి 2014 మధ్యకాలంలో కేవలం 363 కిలోమీటర్ల ట్రాక్‌లు మాత్రమే కొత్తగా అందుబాటులోకి వచ్చాయన్నారు కేంద్రమంత్రి. అయితే, 2014 నుంచి 2025 మధ్యకాలంలో 1,582 కిలోమీటర్ల ట్రాక్‌లు ప్రారంభమయ్యాయన్నారు. 'ఈ ఏడాది ఏప్రిల్ 1 నాటికి రాష్ట్రంలో ప్రస్తుతం 12 కొత్త రైల్వే లైన్ల నిర్మాణం, 27 లైన్ల డబ్లింగ్ పనులు జరుగుతున్నాయి. ఈ పనులన్నీ కలిపి 4,498 కిలోమీటర్ల పొడవు ఉంటాయి. వీటి కోసం ప్రభుత్వం రూ.70,231 కోట్లు ఖర్చు చేస్తోంది. రైల్వే మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. గత నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిధిలో (పూర్తిగా లేదా పాక్షికంగా) 15 కొత్త రైల్వే లైన్లు, 49 లైన్ల డబ్లింగ్ పనుల కోసం 64 సర్వేలు చేపట్టారు. ఈ సర్వేలు పూర్తయితే మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టడానికి మార్గం సుగమం అవుతుంది. ఈ పనులన్నీ కలిపి మొత్తం 6,967 కిలోమీటర్ల పొడవు ఉంటాయి' అని కేంద్రమంత్రి తెలిపారు.

# రాజకీయాలకు రజనీ గుడ్ బై



గుంటూరు, డిసెంబర్ 4, జగన్మోహన్ రెడ్డి మంత్రి పదవి ఇచ్చేసరికి విడదల రజిని పొంగిపోయారు. జీవితాంతం రుణపడి ఉంటానని కూడా చెప్పుకొచ్చారు. అయితే జగన్ ఇప్పుడు ఆమెను నియోజకవర్గాల చుట్టూ తిప్పుతున్నారు. అయితే తిరిగి తిరిగి ఆమె ఇప్పుడు విసిగిపోతున్నారు. ఇక నియోజకవర్గం అంటూ జగన్మోహన్ రెడ్డికి చేతులెత్తి దండం పెడుతున్నారు. అదేంటి మంత్రిగా ఇచ్చేటప్పుడు రుణం తీర్చుకోలేనిది అన్నారు కదా.. అందుకే ఫలానా నియోజకవర్గానికి వెళ్లాల్సిందేనని జగన్మోహన్ రెడ్డి తేల్చి చెబుతున్నారు. దీంతో గత కొద్ది రోజులుగా విడదల రజిని కనిపించకుండా మానేశారు. మంత్రి పదవి ఇచ్చిన మాట సరే. కానీ ఈ నియోజకవర్గాల తిప్పుడు ఏంటి అని ప్రశ్నిస్తున్నారు రజిని. పార్టీ పెద్దలకు మొరపెట్టుకుంటున్నారు. ఇలా అయితే కుదరదు అని తేల్చి చెబుతున్నారు.అయితే రజిని వైఖరిలో వైసీపీ శ్రేణులు పెద్దగా మార్పు గమనించడం లేదు. ఎందుకంటే ఆమె మాట తెలుసు వారికి. సైబరాబాద్ మొక్కను సార్ నేను అంటూ చంద్రబాబును నమ్మించారు. అక్కడకు కొద్ది రోజులకే వైసీపీలోకి జంప్ చేశారు. టిడిపిలో ప్లేస్ కల్పించిన ప్రత్తిపాటి పుల్లారావుకే ఝలక్ ఇచ్చారు. పోనీ మంచి నిర్ణయమే తీసుకున్నారు. ఇలా వెళ్లారో లేదో ఎమ్మెల్యే అయ్యారు. అక్కడకు కొద్ది రోజులకే ఈ రాష్ట్రానికి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి అధికారాన్ని చలాయించారు. అయితే ఇంతటి అవకాశం కల్పించిన జగన్మోహన్ రెడ్డి ఆమెను గుంటూరుకు వెళ్ళమని ఆదేశించడమే తరువాయి వెళ్లారు. కానీ ఘోర పరాజయం ఎదురు కావడంతో తన చిలకలూరిపేటకు వచ్చేసారు.అయితే చిలకలూరిపేటలో వద్దు ఈసారి రేపల్లెకు వెళ్ళండి అంటూ రజనీకి ఆదేశాలు ఇచ్చారు జగన్. అయితే మొన్ననే గుంటూరు వెళ్లాను కదా సార్.. రేపల్లె వెళ్లలేను అంటూ సెలవిచ్చారు రజిని. అయితే జగన్మోహన్ రెడ్డి మాటకు ఎదురు చెప్పేసరికి ఆయనకు ఆగ్రహం వచ్చిందట. పోనీ ఏదైనా ఇతర పార్టీలో చేరుదాము అంటే రజనీకి ఆప్షన్ లేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉంటే రేపల్లె వెళ్లాలి. అక్కడ ఏమంత పరిస్థితి బాగాలేదు. కక్కలేక మింగలేక రజిని సతమతమవుతున్నారు. రేపల్లె వెళ్లడం లేదు.. ఉన్న చిలకలూరిపేటలో కనిపించడం లేదు. ఎందుకు వచ్చింది గొడవ అంటూ మళ్ళీ సైబరాబాద్ నీడకు వెళ్ళిపోయారంటూ సెటైర్లు పడుతున్నాయి. చూడాలి ఆమె రాజకీయ ప్రయాణం ఎలా ఉంటుందో?

# జగన్ విమాన ఖర్చుల గోల...


విశాఖపట్టణం, డిసెంబర్ 4, ఏపీలో నేతల విమాన ప్రయాణాలు, విదేశీ పర్యటనల ఖర్చుకు సంబంధించిన రచ్చ నడుస్తోంది. ప్రైవేటు పర్యటనలకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఖర్చులు చూపించారని ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. ముఖ్యంగా ఈ విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార కూటమిని టార్గెట్ చేసింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ పర్యటనలు, విమాన ఖర్చులు ఇవి అంటూ సాక్షి మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. అయితే వాటికి పక్కా ఆధారాలు చూపించలేకపోతున్నారు. అయితే ఆధారాలతో తెలుగుదేశం కౌంటర్ ఇస్తుండడం మాత్రం ఇప్పుడు హాట్ టాపిక్ అవుతోంది. సోషల్ మీడియాలో ఇదే వైరల్ అంశంగా మారింది.ప్రధానంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మంత్రి లోకేష్ పై దృష్టి పెట్టింది. గడిచిన 18 నెలల కాలంలో చాలాసార్లు విదేశీ పర్యటనలకు వెళ్లారు లోకేష్. ఆపై తరచూ హైదరాబాద్ వెళుతూ వస్తున్నారు. ఢిల్లీ పర్యటనలకు సైతం వెళ్తున్నారు. అయితే ఈ విమాన ఖర్చులన్నింటినీ ప్రభుత్వం భరిస్తోందని సాక్షి మీడియాలో పతాక శీర్షిక కథనాలు వచ్చాయి. దీనిపై టిడిపి కూడా ఘాటుగానే స్పందించింది. సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు సేకరించి సోషల్ మీడియాలో పెట్టారు. గడిచిన 18 నెలల కాలంలో లోకేష్ చాలా పర్యటనలకు వెళ్లారని.. కానీ ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు అన్నది తెలుగుదేశం పార్టీ మాట.

# స్పోర్ట్స్ న్యూస్

## ఆసీస్ గడ్డపై రూట్ సెంచరీ

2025 యాషెస్ సిరీస్?లో ఆస్ట్రేలియా- ఇంగ్లాండ్? మధ్య రెండో టెస్టులో తొలి రోజు ఆట ముగిసింది. తొలి ఇన్నింగ్స్?లో తొలుత బ్యాటింగ్ చేస్తున్న ఇంగ్లాండ్ 325-9 స్కోర్?తో ఉంది. క్రీజులో జో రూట్ (135 పరుగులు), జోఫ్రా ఆర్చర్ (32 పరుగులు) ఉన్నారు. ఆసీస్?? బౌలర్లలో మిచెల్ స్టార్క్ 6, మిచెల్ నజీర్, స్కాట్ బొలాండ్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. తొలి ఇన్నింగ్స్?లో రూట్ బ్యాటింగే హైలైట్. తన టెస్టు కెరీర్?లో తొలిసారి ఆస్ట్రేలియా గడ్డపై సెంచరీ సాధించాడు. ఆస్ట్రేలియాలో రూట్? శతకం నమోదు చేసేందుకు 30 ఇన్నింగ్స్?లు తీసుకున్నాడు. అలాగే రూట్? కెరీర్?లో ఇది 40వ టెస్టు సెంచరీ కావడం విశేషం. కెరీర్‌లో లోటుగా మారిన ఈ సెంచరీని సాధించేందుకు జోరూట్‌కు తాజా పర్యటనలో మూడు ఇన్నింగ్స్‌ల సమయం పట్టింది. తొలి టెస్ట్‌లో దారుణంగా విఫలమైన జోరూట్.. పింక్ బాల్ టెస్ట్‌లో తన ట్రేడ్ మార్క్ బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. మిచెల్ స్టార్క్ ధాటికి ఆదిలోనే బెన్ డకెట్, ఓలీ పోప్ డకౌటవ్వగా.. జాక్ క్రాలీ(76)తో కలిసి జోరూట్ జట్టును ఆదుకున్నాడు. మూడో వికెట్‌కు 107 పరుగుల భాగస్వామ్యాన్ని అందించాడు. జాక్ క్రాలీ వెనుదిరిగినా.. హ్యారీ బ్రూక్(31), బెన్ స్టోక్స్(19), విల్ జాక్స్(19), జోఫ్రా ఆర్చర్(32 బ్యాటింగ్)ల సాయంతో విలువైన భాగస్వామ్యాలను నెలకొల్పాడు. ఈ క్రమంలో 83 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న జోరూట్.. 181 బంతుల్లో శతకాన్ని పూర్తి చేశాడు. ఈ భారీ ఇన్నింగ్స్‌తో ఆస్ట్రేలియా గడ్డపై 1000 పరుగుల మార్క్‌ను అందుకున్నాడు. ఇప్పటి వరకు ఆసీస్ గడ్డపై 30 ఇన్నింగ్స్‌లు ఆడిన జోరూట్ 1006 పరుగులు చేశాడు. ఇందులో తాజా సెంచరీతో పాటు 9 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో జోరూట్‌కు ఇది 22వ సెంచరీ. ఇప్పటికే ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్న జోరూట్.. తన స్థానాన్ని మరింత పదిలం చేసుకున్నాడు. మరే బ్యాటర్ కూడా అతనికి దరిదాపుల్లో లేడు. డబ్ల్యూటీసీ చరిత్రలో 129 ఇన్నింగ్స్‌లు ఆడిన జోరూట్ 22 శతకాలు చేయగా.. స్టీవ్ స్మిత్ 13, మార్నస్ లబుషేన్ 11, కేన్ విలియమ్సన్ 11, శుభ్‌మన్ గిల్ 10 సెంచరీలతో తర్వాతి స్థానంలో నిలిచారు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఇంగ్లండ్ తరఫున అత్యధిక సెంచరీలు బాదిన బ్యాటర్ల జాబితాలో జోరూట్(59ి) అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. అలిస్టర్ కుక్(38), కెవిన్ పీటర్సన్(32), గ్రహమ్ కోచ్(28), ఆండ్రూ స్ట్రాస్(27) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. అంతర్జాతీయ క్రికెట్‌లో 100 సెంచరీలతో సచిన్ టెండూల్కర్ అగ్రస్థానంలో ఉండగా.. విరాట్ కోహ్లీ(84), రికీ పాంటింగ్(71), కుమార సంగక్కర(63), జాక్వాస్ కల్లీస్(62), జోరూట్(59ి) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. జోరూట్ సెంచరీతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ 74 ఓవర్లలో 9 వికెట్లకు 325 పరుగులు చేసింది. క్రీజులో జోరూట్(135 బ్యాటింగ్), జోఫ్రా ఆర్చర్(32 బ్యాటింగ్) ఉన్నాడు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్(6/71) ఆరు వికెట్లు తీయగా.. మైఖేల్ నెజర్, స్కాట్ బోలాండ్ తలో వికెట్ తీసారు.

## అనుష్క మద్దతుకు నెటిజన్లు ఫిదా



దక్షిణాఫ్రికాతో రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండో వన్డేలో టీమిండియా ఓటమి పాలైనప్పటికీ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తన అద్భుత శతకంతో అభిమానులను అలరించాడు. ఈ మ్యాచ్‌లో కోహ్లీ సెంచరీ సాధించిన వెంటనే ఆయన భార్య, బాలీవుడ్ నటి అనుష్క శర్మ సోషల్ మీడియా వేదికగా తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. విరాట్ కోహ్లీ తన 53వ వన్డే శతకాన్ని (ఓవరాల్‌గా 86వ అంతర్జాతీయ సెంచరీ) పూర్తి చేసుకున్న కాసేపటికే, అనుష్క శర్మ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఒక ప్రత్యేక పోస్ట్ పెట్టారు. మైదానంలో విరాట్ కోహ్లీ బ్యాట్ పైకెత్తి ప్రేక్షకులకు అభివాదం చేస్తున్న ఫోటోను షేర్ చేసిన ఆమె, దానికి 'హార్ట్' , 'చప్పట్లు' ఎమోజీలను జత చేశారు. ఎలాంటి రాతపూర్వక క్యాప్షన్ లేకపోయినా, ఈ ఎమోజీలతోనే ఆమె తన భర్త ప్రదర్శన పట్ల ఎంత గర్వంగా ఉందో తెలియజేశారు. ప్రస్తుతం ఈ స్క్రీన్ షాట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ (102), రుతురాజ్ గైక్వాడ్ (105) సెంచరీలతో చెలరేగడంతో భారత్ 358 పరుగుల భారీ స్కోరు సాధించింది. అయితే, బౌలర్ల వైఫల్యం కారణంగా దక్షిణాఫ్రికా ఈ లక్ష్యాన్ని ఛేదించి 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. జట్టు ఓడిపోయినప్పటికీ, కోహ్లీ పోరాటపటిమకు, అనుష్క మద్దతుకు నెటిజన్లు ఫిదా అవుతున్నారు. గత ఆదివారం రాంచీలో జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ 17 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో, డిసెంబర్ 6, శనివారం విశాఖపట్నంలో జరగనున్న మూడవ, చివరి మ్యాచ్ సిరీస్ విజేతను నిర్ణయించనుంది. సిరీస్ ఆరంభ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ తన 52వ శతకాన్ని సాధించి, భారత్‌ను 349/8 స్కోరుకు చేర్చడంతో అతనికి 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది. ఆ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా తమ ఇన్నింగ్స్‌లోని 50వ ఓవర్లో 332 పరుగులకు ఆలౌట్ అయింది. ఇదిలా ఉండగా, డిసెంబర్ 11న తమ 8వ వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకోనున్న అనుష్క, విరాట్ లండన్‌కు మకాం మార్చినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ జంట డిసెంబర్ 2017లో ఇటలీలో అంగరంగ వైభవంగా వివాహం చేసుకున్నారు. వీరికి 2021లో కుమార్తె 'వామిక', 2024 ఫిబ్రవరిలో రెండవ సంతానంగా కుమారుడు 'అకాయ్' జన్మించిన సంగతి తెలిసిందే.

## లివింగ్‌స్టోన్ బీభత్సం

ఇంటర్నేషనల్ లీగ్ టీ20లో భాగంగా జరిగిన రెండో మ్యాచ్‌లో అబుదాబి నైట్ రైడర్స్ విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ఆ జట్టు 20 ఓవర్లలో 233 పరుగుల భారీ స్కోరు చేసింది. లియామ్ లివింగ్‌స్టోన్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో జట్టును నడిపించాడు. 38 బంతుల్లో 8 సిక్సర్లు, 2 ఫోర్లు సహా 82 పరుగులు చేశాడు. షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ కూడా 27 బంతుల్లో 45 పరుగులు చేశాడు. దీనికి ప్రతిస్పందనగా, 2026 %శ్రూా% సీజన్ కోసం %=జదీ% అట్టిపెట్టుకున్న టిమ్ డేవిడ్ 24 బంతుల్లో 60 పరుగులు చేసి బలమైన పోరాటం చేశాడు. అయితే, అతని ఇన్నింగ్స్ ఫలించలేదు,



ఎందుకంటే జట్టు 20 ఓవర్లలో 194 పరుగులు మాత్రమే చేసి, 9 వికెట్లు కోల్పోయి, చివరికి 39 పరుగుల తేడాతో ఓడిపోయింది. అబుదాబి నైట్ రైడర్స్ జట్టు మొదట బ్యాటింగ్ చేసి 233 పరుగులు చేసి అద్భుతమైన ప్రదర్శన ఇచ్చింది. ఆ జట్టు ప్రారంభం నుంచే జోరు ప్రదర్శించి 20 ఓవర్లలో పరుగులు సాధించడం కొనసాగించింది. లియామ్ లివింగ్‌స్టోన్ అత్యంత అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు, కేవలం 38 బంతుల్లో రెండు ఫోర్లు, ఎనిమిది భారీ సిక్సర్లతో అజేయంగా 82 పరుగులు చేశాడు. అతను మైదానంలోకి వచ్చిన క్షణం నుంచి బౌలర్లపై పూర్తిగా ఆధిపత్యం చెలాయించాడు. పరుగుల వర్షం కురిపించాడు. అతనికి షర్ఫాన్ రూథర్‌ఫోర్డ్ చక్కని మద్దతు ఇచ్చాడు. అతను 27 బంతుల్లో 45 పరుగులు చేశాడు. అగ్రస్థానంలో ఉన్న అలెక్స్ హేల్స్ 19 బంతుల్లో 32 పరుగులు చేసి త్వరిత ఆరంభాన్ని అందించాడు. అలీషాన్ షరాఫు కూడా 23 బంతుల్లో 34 పరుగులు జోడించాడు. మైఖేల్ పెప్పర్ కేవలం 15 పరుగులు చేసి నిష్క్రమించాడు. చివరి ఓవర్లలో, ఆండ్రీ రస్సెల్ కేవలం నాలుగు బంతుల్లో అజేయంగా 11 పరుగులు జోడించి స్కోరును మరింత పెంచాడు. మొత్తంమీద, జట్టు 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 233 పరుగులు చేసింది. ఇది బలమైన స్కోరుగా అనిపించింది. ప్రత్యర్థి జట్టు బౌలర్లలో ఆదిల్ రషీద్ ఎంపికయ్యాడు. నాలుగు ఓవర్లు బౌలింగ్ చేసి, 31 పరుగులు ఇచ్చి, రెండు వికెట్లు తీసుకున్నాడు. నేత్రావల్కర్, ప్రిటోరియస్ ఒక్కొక్కరు ఒక్కో వికెట్ పడగొట్టారు. కానీ మిగిలిన బౌలర్లు తీవ్రంగా ఓడిపోయారు. 234 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో షార్జా వారియర్స్ జట్టు పేలవమైన ఆరంభాన్ని అందించింది. వరుసగా వికెట్లు కోల్పోయి ఒత్తిడిలో పడ్డారు. చివరికి, 20 ఓవర్లలో 9 వికెట్లకు 194 పరుగులకే ఆలౌట్ అయింది. 39 పరుగుల తేడాతో మ్యాచ్‌ను కోల్పోయారు. ఓపెనర్ జాన్సన్ చార్లెస్ కేవలం 10 పరుగులు మాత్రమే చేయగలిగారు. టామ్ కోహ్లర్-కాడ్మోర్ 18 బంతుల్లో 14 పరుగులకు అవుట్ అయ్యారు. ఆ తర్వాత టామ్ అబెల్ కేవలం 6 పరుగులకే ఔటయ్యాడు. టిమ్ డేవిడ్ జట్టు తరఫున అత్యంత అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 24 బంతుల్లో 7 భారీ సిక్సర్లు, 2 ఫోర్లతో సహా 60 పరుగులు చేశాడు. అతని విధ్వంసక బ్యాటింగ్ కొంతకాలం పాటు జట్టు తిరిగి పుంజుకుంటుందనే భావనను కలిగించింది. మిడిల్ ఆర్డర్‌లో డ్వైన్ ప్రిటోరియస్ కూడా బాగా ఆడాడు. 20 బంతుల్లో 39 పరుగులు చేశాడు. దిగువన, ఆదిల్ రషీద్ 11 బంతుల్లో 25 పరుగులు జోడించడం ద్వారా స్కోరును కొంత గౌరవప్రదంగా మార్చడానికి ప్రయత్నించాడు. అయితే, ఇతర బ్యాట్స్‌మెన్ అంచనాలను అందుకోలేకపోయారు. సికందర్ రజా 8 పరుగులకు, దినేష్ కార్తీక్ 5 పరుగులకు, రయీస్ అహ్మద్ కేవలం 1 పరుగుకు ఔటయ్యారు. కెప్టెన్ టిమ్ సౌథీ చివరికి 5 బంతుల్లో 10 పరుగులు చేశాడు. మొత్తంమీద, షార్జా వారియర్స్ బ్యాటింగ్ తడబడింది.

## సెలెక్టర్లపై రింకూ అభిమానుల ఆగ్రహం

దక్షిణాఫ్రికాతో జరిగే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు బీసీసీఐ జట్టును ప్రకటించింది. సూర్యకుమార్ యాదవ్ 15 మంది ఆటగాళ్లకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు, శుభ్‌మన్ గిల్ వైస్ కెప్టెన్‌గా, హార్దిక్ పాండ్యా తిరిగి జట్టులోకి వచ్చారు. రింకు సింగ్‌ను జట్టు నుంచి తొలగించడంపై చాలా మంది అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, సోషల్ మీడియాలో సెలెక్టర్లను విమర్శిస్తున్నారు. రింకు సింగ్ ఫినిషర్ పాత్ర పోషిస్తున్నాడు, అయితే అతనికి ప్లేయింగ్ ఎలెవెన్‌లో స్థిరమైన అవకాశాలు రాలేదు. హార్దిక్ పాండ్యా గాయం కారణంగా అతను కేవలం ఆసియా కప్ ఫైనల్‌లో మాత్రమే ఆడే అవకాశం లభించింది. ఈ సంవత్సరం, రింకు ఆరు టీ20లలో ఆడాడు, వాటిలో మూడు మ్యాచ్‌లలో బ్యాటింగ్ చేశాడు. అతనికి పరిమిత అవకాశాలు లభించినప్పటికీ, అతను చాలా మ్యాచ్‌లలో తనదైన ముద్ర వేశాడు. ఇప్పుడు, దక్షిణాఫ్రికాతో జరిగే టీ20 సిరీస్ నుంచి తొలగించడంతో, అతని అభిమానులు సెలెక్టర్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక వినియోగదారుడు రింకు సింగ్ టీ20 గణాంకాలను ప్రస్తావిస్తూ, అతను టీ20లలో భారతదేశపు అత్యుత్తమ ఫినిషర్ అని పేర్కొన్నాడు, అయినప్పటికీ అతన్ని తొలగించారు. మరొక వినియోగదారుడు చీఫ్ సెలెక్టర్, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై తమకు నచ్చిన ఆటగాళ్లను ఎంచుకున్నారని ఆరోపించారు. మరొక వినియోగదారుడు వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్ చివరి ఓవర్లలో వేగంగా పరుగులు చేయలేరని, సంజు శామ్‌సన్ కూడా ఫినిషర్ కాదని రాశారు. రింకు సింగ్ 35 మ్యాచ్‌లలో 25 ఇన్నింగ్స్‌లలో మొత్తం 550 పరుగులు చేశాడు. ఈ ఫార్మాట్‌లో అతని అత్యధిక స్కోరు 69ి, అతని స్ట్రైక్ రేట్ 161.76, సగటు 42.30. అతను టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో మూడు అర్ధ సెంచరీలు సాధించాడు.



## ప్రసిద్ధ్ కృష్ణ పేలవ బౌలింగ్

రాయ్‌పూర్‌లో జరిగిన రెండో వన్డేలో టీమిండియా ఓటమికి ఒక ఆటగాడి పేలవ ప్రదర్శన ప్రధాన కారణమని విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఆ ఆటగాడి కారణంగానే గెలుస్తుందనుకున్న మ్యాచ్ చేజారిందని క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి. రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండో వన్డేలో టీమిండియా 4 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా చేతిలో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో ఓటమికి ప్రధాన కారణం భారత పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ  పేలవ బౌలింగ్ అని చెప్పవచ్చు. ఈ మ్యాచ్‌లో ప్రసిద్ధ్ కృష్ణ రెండు వికెట్లు తీసినప్పటికీ, భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. 8.2 ఓవర్లు బౌలింగ్ చేసిన అతను ఏకంగా 85 పరుగులు ఇచ్చాడు. అతని ఎకానమీ రేటు 10.20గా ఉండటం గమనార్హం. మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 358 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ (102), రుతురాజ్ గైక్వాడ్ (105) సెంచరీలతో చెలరేగారు. ఈ భారీ స్కోరుతో టీమిండియా విజయం ఖాయమని అందరూ భావించారు. అయితే, దక్షిణాఫ్రికా 49.2 ఓవర్లలోనే 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. దీంతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ప్రస్తుతం 1-1తో సమమైంది. ఈ మ్యాచ్‌లో అత్యధిక పరుగులు ఇచ్చిన బౌలర్‌గా ప్రసిద్ధ్ కృష్ణ నిలిచాడు. మహమ్మద్ షమీ వంటి అనుభవజ్ఞులైన బౌలర్లు జట్టులో అవకాశం కోసం ఎదురుచూస్తుండగా, ప్రసిద్ధ్ కృష్ణ ఇలాంటి ప్రదర్శన చేయడం అతని కెరీర్‌కు ఇబ్బందికరంగా మారే అవకాశం ఉంది. షమీ వంటి బౌలర్లు ఉండి ఉంటే ఫలితం వేరేలా ఉండేదని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. దక్షిణాఫ్రికాతో రాయ్‌పూర్‌లో జరిగిన రెండో వన్డేలో ప్రసిద్ధ్ కృష్ణ రెండు వికెట్లు తీసి ఉండవచ్చు. కానీ, అతను భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో వన్డేలో ప్రసిద్ధ్ కృష్ణ 8.2 ఓవర్లలో 85 పరుగులు ఇచ్చాడు. ఈ కాలంలో అతని ఎకానమీ రేటు 10.20గా ఉంది. రాయ్‌పూర్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో వన్డేలో, భారత బౌలర్లలో ప్రసిద్ కృష్ణ అత్యధిక పరుగులు చేసిన బౌలర్‌గా నిలిచాడు. ప్రసిద్ కృష్ణ పేలవమైన ప్రదర్శన తర్వాత, అతని వన్డే కెరీర్ ఇప్పుడు ప్రమాదంలో పడింది. మహమ్మద్ షమీ వంటి ప్రాణాంతకమైన, అనుభవజ్ఞుడైన ఫాస్ట్ బౌలర్ టీమిండియాలో అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో మహమ్మద్ షమీ ఆడి ఉంటే, టీమ్ ఇండియా బౌలింగ్ దాడి గణనీయంగా బలంగా ఉండేది. సిరీస్ నిర్ణయాత్మకమైన మూడో వన్డే డిసెంబర్ 6న విశాఖపట్నంలో జరగనుంది. ఆ తర్వాత 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ జరగనుంది.



## సచిన్ రికార్డుపై కన్నేసిన కోహ్లీ..

రాయ్‌పూర్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో వన్డేలో వరుసగా రెండో సెంచరీతో తన ఖాతాలో 53వ వన్డే శతకాన్ని నమోదు చేశాడు టీమ్‌ఇండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ. అయితే అంతర్జాతీయ క్రికెట్‌లో మాత్రం విరాట్ కోహ్లీకి ఇది 84వ సెంచరీ. మాస్టర్ బ్లాస్టర్ సచిన టెండూల్కర్ సాధించిన 100 సెంచరీలను సాధించాలంటే



కోహ్లీ 16 శతకాలు నమోదు చేయాల్సి ఉంటుంది. శనివారం (డిసెంబర్ 6)న వైజాగ్‌లో జరుగుతున్న సిరీస్‌లో విరాట్ కోహ్లీ మరో వన్డే ఆడతాడు. టెస్టు, టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన కారణంగా.. అంతర్జాతీయంగా విరాట్ కోహ్లీ కేవలం వన్డేలకే పరిమితమయ్యాడు. దీంతో కొద్ది మ్యాచ్‌లు మాత్రమే అతను ప్రాతనిధ్యం వహించే అవకాశం ఉంది. ఆ తర్వాత 2026 జనవరిలో న్యూజిలాండ్‌తో మూడు వన్డే మ్యాచ్‌లు ఆడనున్నాడు. ఆ తర్వాత వచ్చే ఏడాది జులైలో ఇంగ్లాండ్ పర్యటనలో భాగంగా వన్డే మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉంది. వచ్చే ఏడాది జూలైలో ఇంగ్లాండ్ సిరీస్, భారతదేశం కనీసం ఆరు లీగ్ మ్యాచ్‌లు ఆడే 2027 వన్డే ప్రపంచ కప్ మధ్య.. భారతదేశం ఆసియా కప్‌తో పాటు రెండు స్వదేశీ సిరీస్‌లను ఆడుతుంది. అంటే కోహ్లీ 16 సెంచరీలు సాధించడానికి.. అంతర్జాతీయ క్రికెట్‌లో 100 సెంచరీల రికార్డును చేరుకునేందుకు విరాట్ కోహ్లీకి మరో 20 మ్యాచ్‌లు వరకు అవకాశం ఉంటుందని అంచనా. అయితే  20 మ్యాచ్‌లలో 17 సెంచరీలు చేయడం ఏ ఆటగాడికైనా చాలా కష్టమైన పని, కానీ అది అసాధ్యం అయితే కాదు. కోహ్లీ ఇప్పటివరకు న్యూజిలాండ్‌తో 33 వన్డేలు ఆడాడు. ఆ 33 మ్యాచ్‌లలో అతను ఆరు సెంచరీలు చేశాడు. 2023 వన్డే ప్రపంచ కప్ సెమీఫైనల్‌లో కివీస్‌పై భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ తన 50వ వన్డే సెంచరీని సాధించాడు. అదే విధంగా ఇంగ్లాండ్‌లో కోహ్లీ ఇప్పటివరకు 33 వన్డేలు ఆడాడు. అతని ఖాతాలో ఒక సెంచరీ ఉంది. ఇంగ్లాండ్‌లో అతని ఏకైక వన్డే సెంచరీ 2011లో వచ్చింది. సెప్టెంబర్ 16, 2011న కార్డిఫ్‌లోని సోఫియా గార్డెన్స్‌లో జరిగిన మ్యాచ్‌లో, అతను ఎంఎస్ ధోని కెప్టెన్సీలో 4వ స్థానంలో బ్యాట్స్‌మన్‌గా 93 బంతుల్లో 107 పరుగులు చేశాడు. పురుషుల వన్డే ప్రపంచ కప్‌లో కోహ్లీ ఇప్పటివరకు ఆడిన 37 మ్యాచ్‌ల్లో కేవలం ఐదు సెంచరీలు చేశాడు. ఆ ఐదు సెంచరీలలో.. విరాట్ కేవలం 2023 ప్రపంచకప్ ఎడిషన్‌లోనే అత్యధికంగా మూడు సెంచరీలు చేశాడు. ఇది ఆ ఏడాది అక్టోబర్ 5 నుండి నవంబర్ 19 వరకు భారతదేశం వేదికగా వరల్డ్ కప్ జరిగింది.

## టీ20 క్రికెట్‌లో రోహిత్ రీఎంట్రీకి రెడీ

టీమిండియా టెస్టు, వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలికిన ఈ స్టార్ బ్యాటర్, దేశవాళీ టీ20 టోర్నమెంట్ అయిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో  ఆడేందుకు సిద్ధంగా ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. రోహిత్ శర్మ తన సొంత జట్టు ముంబై తరపున సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ నాకౌట్ మ్యాచ్‌లలో ఆడేందుకు ఆసక్తి చూపించినట్లు సమాచారం. ఈ విషయాన్ని ముంబై క్రికెట్ అసోసియేషన్ వర్గాలు ధృవీకరించినట్లు జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. ముంబై జట్టు లీగ్ దశలో అద్భుత ప్రదర్శనతో నాకౌట్‌కు చేరడం ఖాయంగా కనిపిస్తోంది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ నాకౌట్ మ్యాచ్‌లు డిసెంబర్ 12 నుంచి 18 మధ్య జరగనున్నాయి. ప్రస్తుతం రోహిత్ శర్మ దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్ ఆడుతున్నారు. ఈ సిరీస్ డిసెంబర్ 6న ముగుస్తుంది. ఆ తర్వాత రోహిత్ ముంబై జట్టుకు అందుబాటులో ఉంటారు. 2024 టీ20 వరల్డ్ కప్ విజయానంతరం రోహిత్ శర్మ అంతర్జాతీయ టీ20లకు గుడ్ బై చెప్పిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మళ్లీ టీ20 ఫార్మాట్‌లో బ్యాట్ పట్టుకునేందుకు సిద్ధమవ్వడం అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. రాబోయే ఐపీఎల్ సీజన్‌కు సన్నాహకంగా రోహిత్ ఈ నిర్ణయం తీసుకుని ఉండవచ్చని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు.








# సోషల్ మీడియా డిస్కషన్.. ఏముంది ఆ సినిమాలో..!



సోషల్ మీడియాలో గత రెండు రోజులుగా ఒక సినిమా గురించి విపరీతమైన డిస్కషన్ జరుగుతుంది. ముఖ్యంగా సినిమాలోని కొన్ని డైలాగ్స్ ని వైరల్ చేస్తున్నారు. ఈ సినిమాపై ఫెమినిస్ట్ ల రియాక్షన్ ఏంటో అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతకీ ఈ సినిమాలో అంతగా ఏముందు అంటే మగవారి సంపాదన మీద కుటుంబం ఆధారపడి ఉంటుంది.. ఐతే అదే అమ్మాయి జాబ్ చేస్తుంటే మాత్రం అది ఆమె సెల్ఫ్ ప్రొటెక్షన్ కోసం అంటారు. ఐతే ఈ సినిమాలో ఒక మగాడు సంపాదన ఎందుకు ఖర్చు చేస్తాడు.. ఎలా ఖర్చు చేస్తాడు అన్నది కోర్ట్ రూంలో ఒక లాయర్ తన సొంత అనుభవాల కోణంతో చెబుతాడు. ఇది కదా అసలైన విజయం రియో రాజ్, మాళవిక మనోజ్ కలిసి.. ప్రస్తుతం ఈ సీన్ అంతా సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుంది. రియో రాజ్, మాళవిక మనోజ్ కలిసి నటించిన ఆన్ పావం పొల్లతాత్తు సినిమా డిజిటల్ రిలీజ్ తర్వాత మరింత ట్రెండింగ్ లో ఉంది. సినిమా అక్టోబర్ చివర్లో థియేట్రికల్ రిలీజై పర్వాలేదు అనిపించుకోగా రీసెంట్ గా జియో హాట్ స్టార్ లో డిజిటల్ రిలీజైంది. ఈ సినిమా ఓటీటీ రిలీజైన దగ్గర నుంచి అందులోని సీన్స్ ని తెగ వైరల్ చేస్తున్నారు. ఐతే కొంతమంది ఇది కావాలని మహిళలను కించపరచేలా తీశారు అంటూ కామెంట్ చేస్తున్నారు. కానీ మెజారిటీ పీపుల్ మాత్రం ఇదొక మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ అని దీన్ని మరోలా చూడాల్సిన అవసరం లేదని అంటున్నారు. ఏది ఏమైనా ఒక సినిమా సోషల్ మీడియాలో ఈ రేంజ్ డిస్కషన్ పాయింట్ అయ్యింది అంటే అది కచ్చితంగా సక్సెస్ అయినట్టే లెక్క. పెళ్లైన మగాడి కష్టాల నేపథ్యంతో.. ఆల్రెడీ రియో రాజ్, మాళవిక మనోజ్ జో సినిమా చేశారు. ఆ సినిమాలోని కొన్ని సీన్స్ ఇప్పటికీ సోషల్ మీడియాలో హడావిడి చేస్తుంటాయి. ముఖ్యంగా రియో రాజ్, మాళవిక జోడీ చూడముచ్చటగా ఉంటుంది. ఇప్పుడు ఆ ఇద్దరు కలిసి చేసిన ఆన్ పావం పొల్లత్తాత్తు సినిమా సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. పెళ్లైన మగాడి కష్టాల నేపథ్యంతో తెరకెక్కిన ఈ సినిమాలో కేవలం మేల్ సైడ్ మాత్రమే సీన్స్ రాసుకున్నారంటూ కొందరు లేడీ ఆడియన్స్ అంటున్నా సినిమా మాత్రం ఒక రేంజ్ లో ట్రెండింగ్ కొనసాగిస్తుంది. సినిమాలో చూపించినంత మాత్రాన ఇలా ఉంటుందా అని కొన్ని అనిపించినా రియల్ లైఫ్ లో కొన్ని ఇన్సిడెంట్స్ సినిమాలో చూపించే దాని కన్నా ఇంకా ఎక్స్ ట్రీం లెవెల్లో ఉంటాయి. ఐతే రియల్ ఇన్సిడెంట్స్ నేపథ్యంతో తీసే సినిమాలకు ఇలాంటి మిశ్రమ స్పందన రావడం కామనే. ఐతే సినిమా మీద ఒపీనియన్ చెప్పేందుకు కూడా ఓటీటీలో ఆన్ పావం పొల్లత్తాత్తు సినిమా తెగ చూస్తున్నారు నెటిజెన్లు.

# టాలీవుడ్ లో అలా చూసి షాక్ అయ్యాను : దుల్కర్



సినిమా ఇండస్ట్రీలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా 8 గంటల పని డిమాండ్ వినిపిస్తున్న విషయం తెలిసింది. సాధారణ నటీనటులు మాత్రమే కాకుండా స్టార్ హీరోయిన్స్ సైతం షూటింగ్ కేవలం 8 గంటలు మాత్రమే ఉండాలి అనే డిమాండ్ చేయడం వల్లే ఇప్పుడు దేశవ్యాప్తంగా ఈ చర్చ జరుగుతోంది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దేశవ్యాప్తంగా గుర్తింపు ఉన్న హీరోయిన్ అయినా దీపిక పడుకొనే 8 గంటల పని డిమాండ్ కారణంగా ఆమెకు పలు సినిమా ఆఫర్లు చేజారాయి అనేది టాక్. అయినా కూడా తాను తన డిమాండ్ ని వెనక్కి తీసుకోవడం లేదు. ఏ నిర్మాత అయితే ఎనిమిది గంటల పని కి ఒప్పుకుంటాడో ఆ సినిమానే దీపిక చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇది తన ఒక్కదాని కోసం కాదని సినిమాలో నటించే అలాగే సినిమా కోసం పనిచేసే ప్రతి ఒక్కరి ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు దీపిక ఆమధ్య ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. దీపిక డిమాండ్ ని తప్పుపడుతున్న నిర్మాతలు ఉన్నారుఅలాగే నటీనటులు కూడా ఉన్నారు. సినిమా అనేది ఒక ఉద్యోగం కాదని, సినిమా అనేది టైం పెట్టుకుని చేసేది కాదని చాలామంది అంటున్నారు. షూటింగ్ గ్యాప్ లో మీరు విశ్రాంతి తీసుకునే అవకాశం ఉంటుంది. అలాగే రెగ్యులర్ షూటింగ్ ఉండదు. కనుక రోజుకు ఇన్ని గంటలు మాత్రమే షూటింగ్ చేయాలి అనే నిబంధన పెట్టుకుని వర్క్ చేస్తే కచ్చితంగా నిర్మాత లాస్ అవుతాడని అలాగే సినిమా అనుకున్న సమయం కి పూర్తి కాదని ఇండస్ట్రీలోని కొందరు దీపిక డిమాండ్ ని తిరస్కరిస్తున్నారు. బాలీవుడ్ లో మాత్రమే కాకుండా సౌత్ సినిమా ఇండస్ట్రీలో కూడా ఈ విషయమై ప్రముఖంగా చర్చ జరుగుతుంది. తాజాగా సౌత్ స్టార్ హీరోలు అయినా దుల్కర్ సల్మాన్ మరియు రానా స్పందించారు. వారిద్దరు కలిసి నటించిన కాంత సినిమా ప్రమోషన్ సందర్భంగా ఈ విషయమై తమ అభిప్రాయాన్ని చెప్పుకొచ్చారు. ఇద్దరు కూడా పని గంటల డిమాండ్ ని తోసిపిచ్చారు. దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ... మలయాళ స్టార్ హీరో అయిన దుల్కర్ సల్మాన్ ఈ విషయమై మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. మలయాళ సినిమాలు చేస్తున్నప్పుడు షూటింగ్ ఎప్పుడు పూర్తి అవుతుందో క్లారిటీ ఉండేది కాదు. ఒక సినిమా షూటింగ్ మొదలుపెట్టాం అంటే ఆ రోజు అనుకున్న సీన్స్ పూర్తి చేయాల్సి ఉంటుంది. అలా చేయకపోతే నిర్మాతకి ఆర్థిక భారం పెరుగుతుంది. అందుకే కొన్ని సందర్భాల్లో ఎక్కువ పని గంటలు చేయాల్సిన అవసరం ఉంటుంది అని దుల్కర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. అయితే తాను తెలుగులో చేసిన మొదటి సినిమా మహానటి షూటింగ్ సమయంలో ఆశ్చర్యకరమైన సంఘటనలు చూశానని చెప్పుకొచ్చాడు. షూటింగ్ సాయంత్రం 6 గంటల వరకే పూర్తి చేసి ఇంటికి పంపించేవారు. అప్పటి వరకు నేను ఎన్నో సినిమాల్లో నటించాను.. కానీ ఎప్పుడూ అలా ఆరు గంటలకు ఇంటికి పంపించిన దాఖలాలు లేవని దుల్కర్ సల్మాన్ సరదాగా తన సినిమా ఇండస్ట్రీ అయినా మలయాళ సినిమా ఇండస్ట్రీపై కామెంట్స్ చేశాడు. వాళ్లకి కౌంటర్ ఇచ్చిన రానా... తమిళ సినిమా ఇండస్ట్రీలో రెండో శనివారాలు సెలవు ఉంటుంది. అది అందరికీ మంచిదని దుల్కర్ అభిప్రాయం వ్యక్తం చేశాడు. ఒక సినిమా ఒకే రోజు ఎక్కువ గంటలు పనిచేయడం ద్వారా తక్కువ ఖర్చుతో పూర్తి అవుతుంది. అదనంగా ఒకరోజు చేయడం వల్ల ఎక్కువ ఖర్చు అవుతుంది కనుక నిర్మాతగా ఆలోచించినప్పుడు 8 గంటల పని అనేది సినిమా ఇండస్ట్రీలో వర్కౌట్ కాదని, ఒకవేళ అలా చేస్తే నిర్మాతకి నష్టం అని దుల్కర్ అభిప్రాయం వ్యక్తం చేశాడు. ఇక రానా మాట్లాడుతూ సినిమా అనేది ఒక లైఫ్ స్టైల్, ఉద్యోగం కాదు. సినిమాలో నటించాలా వద్దా అనేది వారి వారి అభిప్రాయం. సినిమా సినిమాకి అవసరాలు వేరువేరుగా ఉంటాయి. ఫ్యాక్టరీలో పని చేసినట్లుగా 8 గంటలు మాత్రమే పనిచేస్తాం అంటే ఇక్కడ వీలుపడదు. ఒక సీన్ బాగా పండాలంటే 8 గంటలు కాదు పది గంటలు అయినా కష్టపడాల్సి ఉంటుంది. అలా కష్టపడేందుకు సిద్ధపడ్డప్పుడు మాత్రమే ఇండస్ట్రీలోకి రావాలని రానా సూచించాడు. ఎనిమిది గంటల పని మాత్రమే కావాలి అంటే వేరే ఉద్యోగం చూసుకోవాలని రానా సున్నితంగా 8 గంటల పని డిమాండ్ చేస్తున్న వారికి కౌంటర్ ఇచ్చాడు.

# బాలయ్య 'అఖండ-2'.. బోయపాటి కొడుకు ఏ రోల్ చేశాడంటే?

: నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్ లో అఖండ 2: తాండవం మూవీ రూపొందిన విషయం తెలిసిందే. బ్లాక్ బస్టర్ హిట్ అఖండకు సీక్వెల్ గా తెరకెక్కిన ఆ సినిమా.. డిసెంబర్ 5వ తేదీన వరల్డ్ వైడ్ గా పాన్ ఇండియా రేంజ్ లో రిలీజ్ కానుంది. ముందు రోజు రాత్రి పెయిడ్ ప్రీమియర్స్ తో సందడి మొదలు కానుంది. అయితే డివోషనల్ యాక్షన్ థ్రిల్లర్ మూవీగా ప్రేక్షకుల ముందుకు రానున్న అఖండ 2తో బోయపాటి శ్రీను చిన్న కొడుకు డెబ్యూ ఇవ్వనున్నాడు. ఇప్పటికే మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ తన కొడుకు వర్షిత్ ను ప్రేక్షకులకు పరిచయం చేశారు బోయపాటి శ్రీను. సినిమాలో ఓ క్యారెక్టర్ చేశాడని, అందరి బ్లెస్సింగ్స్ కచ్చితంగా కావాలని తెలిపారు. ఇది కదా అసలైన విజయం కానీ ఏ రోల్ లో నటించాడన్న విషయంపై అప్పుడు అప్డేట్ ఇవ్వని బోయపాటి.. ఇప్పుడు సోషల్ మీడియాలో వెల్లడించారు. అఖండ-2 రిలీజ్ సందర్భంగా.. ఎక్స్ లో ఫ్యాన్స్ తో చిట్ చాట్ నిర్వహించారు. ఆ సమయంలో సినిమాలో భక్త ప్రహ్లాదుడిగా తన కొడుకు నటించాడని పేర్కొన్నారు. ఇప్పుడు ఆ విషయం నెట్టింట వైరల్ గా మారింది. అయితే అఖండ సీక్వెల్ ట్రైలర్ ను కరెక్ట్ గా అబ్జర్వ్ చేస్తే మాత్రం.. భక్త ప్రహ్లాదుడి పాత్రలో వర్షిత్ కనిపిస్తాడు. అప్పుడు అతనిని ఎవరూ గుర్తించని ఆడియన్స్.. ఇప్పుడు బోయపాటి శ్రీను వెల్లడించాక స్క్రీన్ షాట్స్ తీసి పోస్ట్ చేస్తున్నారు. ప్రహ్లాదుడిగా వర్షిత్.. తన యాక్టింగ్ తో అలా మెప్పిస్తాడో చూడాలని కామెంట్లు పెడుతున్నారు. ఇక సినిమా విషయానికొస్తే.. బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్ లో ఇప్పటికే సింహా, లెజెండ్, అఖండ సినిమాలు వచ్చిన విషయం తెలిసిందే. ఆ మూడు చిత్రాలు కూడా బ్లాక్ బస్టర్లుగా నిలిచాయి. దీంతో ఇప్పుడు రాబోయే అఖండ 2పై భారీ అంచనాలు ఉన్నాయి. కచ్చితంగా బ్లాక్ బస్టర్ హిట్ అని అంతా ఫిక్స్ అయ్యారు. సినిమాలో సంయుక్త మీనన్ హీరోయిన్ గా నటిస్తుండగా.. ఆది పినిశెట్టి మెయిన్ విలన్ గా కనిపించనున్నారు. హర్షాలీ మల్హోత్రా, పూర్ణ, కబీర్ దుహాన్ సింగ్ సహా పలువురు నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. 14 రీల్స్ ప్లస్ బ్యానర్ పై రామ్ ఆచంట, గోపి ఆచంట గ్రాండ్ గా రూపొందిస్తుండగా.. ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ మ్యూజిక్ తో పాటు బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ను అందిస్తున్నారు.





# వైట్ ఫ్రాక్ లో ఏంజెల్ లా మనసు దోచుకుంటున్న అమైరా!

అమైరా దస్తూర్..ఈ హీరోయిన్ కి సౌత్ ఇండస్ట్రీలో ఎక్కువగా గుర్తింపు లేకపోయినప్పటికీ బాలీవుడ్ లో మాత్రం మంచి పాపులారిటీ సంపాదించుకుంది. అంతేకాదు సోషల్ మీడియాలో ఎప్పుడు ఏదో ఒక పోస్ట్ పెట్టి సోషల్ మీడియా సెలబ్రిటీగా మారిపోయింది. అయితే అలాంటి అమైరా దస్తూర్ తాజాగా షేర్ చేసిన ఫోటోలు కుర్రకారుకి మత్తెక్కిపోతోంది. తాజాగా అమైరా దస్తూర్ వైట్ కలర్ డ్రెస్ లో ఉన్న కొన్ని ఫోటోలను తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసింది. ఈ వైట్ కలర్ డ్రెస్ లో అమైరా దస్తూర్ అందాలకు చాలామంది ఫిదా అవుతున్నారు. తెలుపు రంగు డ్రెస్ లో పాలమీగడలాంటి అందంతో అమైరా దస్తూర్ అదుర్స్ అంటూ చాలామంది నెటిజన్స్ ఈ ఫోటోలకి కామెంట్లు పెడుతున్నారు. అంతేకాదు చాలామంది అమైరా దస్తూర్ షేర్ చేసిన ఫోటోలకు లవ్ ఎమోజీలను షేర్ చేస్తూ తెలుపు రంగు డ్రెస్సులో చందమామలా మెరిసిపోతున్నావ్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. మరి కొంతమంది వైట్ ఫ్రాక్ లో ఏంజెల్ లా ఉంది అంటూ కామెంట్లు చేస్తున్నారు. అమైరా దస్తూర్ ఇన్స్టాగ్రామ్ ఖాతాలో ఫోటోలు షేర్ చేయడమే కాకుండా ఆ ఫోటోలకు "స్త్రీతత్వం వికసించడం" అనే క్యాప్షన్ కూడా ఇచ్చింది. ప్రస్తుతం అమైరా దస్తూర్ ఫోటోలు సోషల్ మీడియాని షేక్ చేస్తున్నాయి. ంశ్రీబనీ ఖీవజీట - పాక్ లో మహావతార్... ఇది కదా అసలైన విజయం అమైరా దస్తూర్ సినిమాలు,పర్సనల్ లైఫ్ విషయానికి వస్తే.. మోడలింగ్ ద్వారా సినిమాల్లోకి వచ్చిన అమైరా దస్తూర్ బాలీవుడ్లో 2013 లో వచ్చిన 'ఇసాక్' అనే సినిమాతో ఎంట్రీ ఇచ్చింది.ఆ తర్వాత తమిళంలో వచ్చిన అనేగన్ అనే సినిమాతో తమిళ ప్రేక్షకులకు కూడా దగ్గరైపోయింది. ఈ సినిమా తెలుగులో అనేకుడు అనే పేరుతో విడుదలైంది.అలా మిస్టర్.ఎక్స్, కుంగ్ ఫు యోగ, కాలకండి, రాజ్మా చావల్ , జడ్జిమెంటల్ హై క్యా, మేడ్ ఇన్ చైనా, ప్రస్థానం, కోయీ జానే నా వంటి హిందీ సినిమాల ద్వారా బాలీవుడ్ లో ఫేమస్ అయింది. అలాగే తెలుగులో మనసుకు నచ్చింది, రాజుగాడు వంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు కూడా దగ్గరయ్యింది. చివరిగా అమైరా దస్తూర్ తమిళంలో బఘీర అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కేవలం సినిమాలు మాత్రమే కాకుండా, ది ట్రిప్ -2,తాండవ్, డోంగ్రి టు దుబాయ్ వంటి వెబ్ సిరీస్ లలో కూడా నటించింది.అలా సినిమాలు, వెబ్ సిరీస్ లు చేస్తూనే మరోపక్క సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి ఇంటర్ నెట్ లో కూడా యాక్టివ్ గా ఉంటుంది.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**